అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 16-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 8 సంచిక: 362 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల: 6.50

వశ్శిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

జీబీసీ కార్యాలయం ముందు పోలీసుల పహారా...

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..ఆమోదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించొచ్చని, వేధించవచ్చని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీ విడుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ పోర్టల్ 'ద వైర్'తో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకారం, కక్షసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే సోదాల పేరుతో జరిగేదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖుల ...9లో

కష్టజీవులపై దాడి

మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామాన్యుల మనుగడ
- వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

మాట్లాడుతున్న విజయరాఘవన్

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని జ్యోతిబసునగర్ (శరత్‌చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, బిమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య, ఏఐటీఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజాకృష్ణన్, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుటుంపరిత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్నీ ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

మాట్లాడుతున్న వెంకట్

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రధాన కార్యదర్శి వి.వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంఘాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి వెళ్లిపోతున్నారనీ, బిలియనీర్లు అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనిరాని సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందనీ, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారనీ, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ధనవంతుడిగా అదానీ ఎదిగాడని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వంచిణీ వ్యవస్థను దెబ్బతీస్తున్నదనీ, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

మతోన్మాద ఎజెండాతో దోపిడీకి..

ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి తొస్తున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అక్కడి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని గుర్తుచేశారు. నగదు బదిలీ ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందనీ, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తట్టుకోలేకపోతున్నదనీ, రకరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దింపడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిర్వహించాలనీ, ఈ క్రమంలో అందరినీ ...10లో

కొండగట్టుకు రూ.500 కోట్లు

ప్రపంచాన్ని ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతాం..

- 850 ఎకరాల్లో విస్తరణ పనులు.. 86ఎకరాల్లో సువిశాల పార్కింగ్
- వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు
- ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సూచనలు
- 25ఏండ్ల తరువాత తొలిసారి కొండగట్టును దర్శించుకున్న సీఎం కేసీఆర్
- కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు... మీడియా సహా అందరికీ అనుమతి నిరాకరణ

నవతెలంగాణ - కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

"ప్రపంచాన్నే ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు అంజన్న కేంద్రాన్ని రూపుదిద్దుతాం.. దేశంలో అతిపెద్ద హనుమాన్ క్షేత్రం ఎక్కడ ఉందంటే కొండగట్టు పేరు తలుచుకునేలా మారుస్తాం. మరో రూ.500 కోట్లు మంజూరు చేస్తాం. వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు కల్పిస్తాం. 850 ఎకరాల్లో ఆలయ విస్తరణ, అభివృద్ధి చేపడుతాం. సువిశాలమైన పార్కింగ్ కోసం 86 ఎకరాలు కేటాయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణం సహా వుచ్చరిణీ, అన్నదాన సత్రం, ...9లో

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి

వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలి

- ఆస్తులు కోల్పోయినా, హత్యలకు గురైనా కార్యకర్తలు, ప్రజలు ఎర్రజెండాను వదల్లేదు
- వారి నుంచి మనమంతా స్ఫూర్తి పొందాలి : తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపురలో నేడు జరిగే ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషనర్‌ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలన్నారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి ఎస్‌కేలోని డాక్టి కొమరయ్య హాల్‌లో సభ జరిగింది. నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తమ్మినేని మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో బీజేపీ ప్రభుత్వం త్రిపురలో అప్రజాస్వామిక పద్ధతులు అనుసరిస్తోందని, ఆ పార్టీ దమనకాండను అరికట్టాలన్నారు. త్రిపురలో ప్రతిపక్షాలతోపాటు వారిని అభ్యమనే శత్రువును లేకుండా చేయాలని బీజేపీ దుర్మార్గ ఆలోచన చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టిన గతే బీజేపీ వీటికి పరిపాలనకు పదుతుందని హెచ్చరించారు. అదానీ ఆర్థిక అవకతవకలపై హిండెన్ బర్గ్ వెల్లడించిన.. బీజేపీ ...9లో

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ వేసిన పిటిషన్‌నూ పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 17న విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఆమె తరుపు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ...9లో

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

మార్చి 13న పోలింగ్

- ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం జారీచేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న నామినేషన్ల చివరి తేదీ కాగా, 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ ...9లో

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ విద్వేష ప్రసంగం

- వారిని వెంటాడి...అడవులకు తరిమేయాలని పిలుపు

న్యూఢిల్లీ : కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకొని హిందువుల్లో రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్‌ను వెంటాడి..వెంటాడి చంపాలని కర్నాటక రాష్ట్ర చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొప్పాల్ జిల్లాలో యెల్‌బుర్గాలో బుధవారం జరిగిన ఒక సభలో కాతీల్ మాట్లాడుతూ, "మనమంతా (శ్రీరాముడి భక్తులం. టిప్పు సుల్తాన్‌కు కాదు. మీరంతా టిప్పు సుల్తాన్‌ను ఆరాధిస్తారా? (శ్రీరాముడ్ని ఆరాధిస్తారా? చెప్పండి. ఈ రాష్ట్రానికి కావాల్సింది హనుమంతుడి భక్తులు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ కాదు. టిప్పు సుల్తాన్ భక్తులు, ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు. వెంటాడి చంపేయండి" అంటూ తీవ్రమైన ...9లో

పట్టాలు తప్పిన గోదావరి

తప్పిన పెనుముప్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంకుషాపూర్‌వద్ద ఘటన

నవతెలంగాణ - ఘట్‌కేసర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రైలుకు పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌కు చేరుకోగానే పట్టాలు తప్పింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకెళ్తే.. మంగళవారం సాయంత్రం 5.25 గంటలకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం ఉదయం 6.09 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు 6 బోగీలు అదుపు తప్పాయి. ఎస్1 నుంచి ఎస్4 తో పాటు 2 జనరల్ బోగీలు పట్టాలు తప్పాయి. రైలు పట్టాలు తప్పగానే పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అదుపు తప్పిన 6 బోగీలను ఉదయం 8 గంటలకు రైల్వే అధికారులు విడదీసి ...9లో

నవతెలంగాణపై స్పందన ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది సృష్టంగా, సూటిగా, క్షుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న వివరాలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభ్యుదయ పంపకదిన్ మూ అర్పన్ : స్పందన, నవతెలంగాణ కార్యాలయం 2వ ఫ్లోర్, ఎం.సాహెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీస్ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ధరణి పేరుతో భూ దందాలు

సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

- దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : హాత్ సే హాత్ పాదయాత్రలో రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల బ్యూరో

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ సువర్ణపాలన అందించేం దుకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాహోవ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేవెళ్లిన 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, కొత్తవాడ, ధర్మాపురం, విసునూరు, పాలకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మోసగాళ్లు, దొంగలు పాపిస్తున్నారని ఆరోపించారు. పొరుగిల గడ్డ పాలకుర్తి నేడు అవమాన నికి గురవుతుందని అన్నారు. టీటీపీలో అన్ని పదవులు అనుభవించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.. నమ్మిన వ్యక్తులను, పార్టీని మోసం చేయడంలో ఘనుడని విమర్శించారు.

ధరణి పేరుతో భూ దందాలకు పాల్పడి వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ జెండాను పాలకుర్తిలో ఎగురవేసి ఎర్రబెల్లిని ఇంటికి పాగనంపాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన రిజర్వాయర్ పనులు నేటికీ పూర్తి కాలేదని, కమిషన్ కోసమే పనులను రెట్టింపు చేశారని ఆరోపించారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తే ఇక్కడ యువకుడు ప్రశ్నించేవాడని వస్తుందనే అక్కసుతో మంజూరుకు కృషి చేయడం లేదన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని, ఏకకాలంలో రూ.2 లక్షల వంట రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్స్ అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తామని, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. యాత్రలో.. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పార్టీ ప్రచార కార్యదర్శి బాలలక్ష్మి శోభారాణి, శ్యామరావు, డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ మెంబర్ డాక్టర్ ఆకుల లక్ష్మీనారాయణ నాయక్, సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య బల్దూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక నర్సనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world

రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు దీని ఒక్క కార్యాలయం : సిటిలో బిస్నెస్‌పార్క్ మేనేజ్‌మెంట్ ఎస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్, మొదటి అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఆస్ట్), ముంబయి-400 042.

మొదటిడిఫోసిట్ బ్యాంక్ లిమిటెడ్ మరి ఆంజుల్ మల్లిన మెహుఆలియా ఇన్వెస్టరులకు నందలంధరుడిన సమీపవారం మలయు అకిలంగా ప్రకటిస్తున

మీరుక పేర్కొన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ ("ఆ బ్యాంక్") యొక్క రుణగ్రీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ సౌలభ్యంపొందిన ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, బిల్డింగ్ నెం.1, ఎ-వింగ్, "ఆర్కిడ్ హైట్స్" అనే పేరుగల భవనంలో, సర్వే నెం.29, హిస్సా నెం.1, గ్రామం కాసర్వడవలి, థానే పశ్చిమ, థానే-400 607 మరియు మేజర్ డిస్ట్రిక్ట్ థానే, మహారాష్ట్ర రాష్ట్రంలో ఉన్న మొత్తానికి తిరిగి చెల్లించవలసిన బకాయిలు చెల్లించడంలో మీరు విఫలం చూపటమైనది. దీనిని దృష్టిలో ఉంచుకొని, ఆ బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన స్థిరాస్తులను తనఖా ఉన్న పరిస్థితిలో 7 రోజులలోపు తిరిగి చెల్లించాలని, లేదంటే నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఆస్తిని పంచాలి వారి వేలంకు లేదా తనఖాపెట్టిన స్థిరాస్తులకు సంబంధించిన ఏదైనా ఇతర చర్యలు తీసుకోవలసి వస్తుందని ఈ నోటీసు జారీ చేయడంగా తనఖాదారులకు మరియు సాధారణ ప్రజలకు ఈ విషయం రుణగ్రీతల బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన స్థిరాస్తులకు సంబంధించి బకాయిలు చెల్లించడానికి ఇవ్వబడిన 7 రోజులపై ఈరోజు అనగా ఉన్న పరిస్థితుల ప్రకారం మరియు ఇంకా వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి చెల్లించడానికి ఇవ్వబడిన నోటీసు తేదీ 14 ఫిబ్రవరి, 2023 మరియు అటువంటి నోటీసు తేదీ నుండి ఇప్పటి వరకు ఈ బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన స్థిరాస్తులకు సంబంధించి బకాయిలు చెల్లించడానికి ఇవ్వబడిన 7 రోజులపై తిరిగి చెల్లించడానికి ఇవ్వబడిన వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి

'ఎమ్మెల్సీ' ఫైట్..

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాణిక్‌రెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణిక్‌రెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నియమావళిని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికలో 29,591 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజాసంఘాలను కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి, పీఆర్టీయూ నుంచి చెన్నకేశవరెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎన్నీయూ నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి సైతం తలపడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి. మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో బీజేపీ తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశేష సేవలు అందించే అవకాశాలుం టాయని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాణిక్‌రెడ్డి కోరారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్లో అధిక నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి కేరళ తరహాలో బడ్జెట్లో నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో విద్యావ్యవస్థలోకం పివిలియ్యడాంది. లక్షల్లో ఫీజులు చెల్లించలేని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాణిక్‌రెడ్డిని ఆత్యధిక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని.. ఇకనైనా ఆ విధానాలు మానుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రెండో రోజు బుధవారం నల్లగొండ పట్టణంలోని స్టేజ్ ఎన్ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కొత్త ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టకపోగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లపరం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తుందని, ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ల మీద అజమాయిషీ లేకపోవడంతో రాత్రికి రాత్రే ఉద్యోగాలు తొలగిస్తున్నారన్నారు. దేశంలో అధిక శాతం ఉన్న యువత అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రణాళిక లేదన్నారు. యువజన వ్యతిరేక విధానాలపై ఇతర యువజన సంఘాలను కలుపుకొని మార్చి నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఆదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. నల్గొండ, ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఐటీ నిర్మాణపనులను వెంటనే పూర్తి చేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్, జహీరుద్దీన్, గద్దరు వెంకటేశ్, జగన్, శివవర్మ, వివిధ జిల్లాల కార్యదర్శులు ప్రవీణ్, (శ్రీకాంత్, నవీన్, జాబీర్, తిరుపతి, చింతల రమేష్, మద్దెల ప్రభాకర్, నాగటి ఉపేందర్, నల్లగొండ జిల్లా నాయకులు గుండాల నరేష్, జిట్టా రమేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కార్యవాడి రాము, ప్రసెన్,ఆమనగంటి వేణు, గద్దె కస్సీనర్సు సంధ్య, రేఖక, మమత పాల్గొన్నారు.

కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్సురాహూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్సురాహూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కొడిమ్యాల మండలం (శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొల్లం సత్తయ్య(55) అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికుల 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రమణమూర్తి ఘటనా స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొల్లం ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

చర్చలకు పిలవాలి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాండురు భాస్కర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రావురి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాండురు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు ముదు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిం దని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కారో బార్ పరిస్థితి దీనంగా మార్చిందని విమర్శించా రాయన. ఆయా రంగాల్లో పదోన్నతులు, గ్రేడింగ్‌లు ఉన్నట్లుగానే గ్రామపంచాయతీల్లోనూ పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి పనికి భద్రత కల్పించాలన్నారు.

పాదయాత్ర ముగి సేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాదయాత్రలో బృందం సభ్యులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, నాయకులు పి.గణపతి రెడ్డి, తునికి మహేష్, పి.వినోద్ కుమార్‌తోపాటు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, (శ్రీకాంత్, పాండురు సుధాకర్, వై.సోమన్న, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకా రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, బద్యా రాష్ట్ర నాయకులు ఇరి అహ్మద్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిది అబద్ధపు ప్రచారం

- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో హంగ్ వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యా లయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీబీసీ మీడియా సంస్థపైన ఐటీ దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మీడియానను అణచివేతకు గురిచేయాలనే కేంద్రం ఆలోచన సరైంది కాదన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితిపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం లభించిందన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా సీఎం దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్రంలో అద్భుతమైన పథకాల అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌లే దక్కిందన్నారు. సెస్సుల పేరుతో రాష్ట్రం నుంచి రూ.20 లక్షల కోట్ల మేరలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. నిధుల విడుదలలో రాష్ట్రంపై వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

దేవ్ మోహన్, సమంత

త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్నే ఆపకా..ఆగావే సాగవా అంగరుశమా..జాలైనా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వ్యక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయిక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బురపరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ప్రేమిను కళ్లప్రగింది చూసేంత గొప్పగా తెరకెక్కించారు దైరెక్టర్ గుణశేఖర్. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లీయర్‌గా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట విందుంటే ఓ ఎమోషనల్ ట్రిప్‌లో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గానూ ఆడియెన్స్‌కు ఆమేజింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతుని రీ రికార్డింగ్‌ను బుడాపెస్ట్, హంగేరీలోని సింఫనీ బిడ్వీషియస్స్ వర్క్ చేయటం విశేషం.

సమంత, దేవ్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రంలో డా.ఎం.మోహన్ బాబు, ప్రకాష్ రాజ్, మధుబాల, గౌతమి, అదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలక పాత్రలను పోషించారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ, యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

నవచిత్రం

ఈ తరం ప్రేమకథా చిత్రం

యశస్వి, హరీష్‌శంకర్, దీపక్ సరోజ్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పార్టనర్, భద్ర, రెబెల్'లో పనిచేసిన పాపులర్ లైల్ ఆర్ట్స్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ సృష్టికర్తలు, విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంలో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైలర్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎన్ ఎక్ సెంటిమెంట్ లైఫ్ స్టోరీ' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది నన్ను జనరేషన్ ఎవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, బైజాగ్‌లోని రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్‌ని పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

అందర్నీ కనెక్ట్ చేసే నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్

కశ్మీర పరదేశి

అల్లు అరవింద్ సమర్పణలో కిరణ్ అబ్బవరం, కాశ్మీర పరదేశీ జంటగా నటించిన చిత్రం 'వినరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్శకత్వంలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు
ఈ చిత్రాన్ని నిర్మించారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. మహా శివరాత్రి కానుకగా ఈనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతున్న సందర్భంగా కథానాయిక కశ్మీర పరదేశీ మీడియాతో ముచ్చటించారు.
'మహారాష్ట్ర రాజ్‌పుత్ వంశానికి చెందిన నేను ఫ్యాషన్ స్టూడెంటిని. నటనపై ఉన్న ఇష్టంతో థియేటర్ ఆర్ట్స్ చేశాను. ఆ తర్వాత నాకు 2018లో నాగశౌర్య హీరోగా నటించిన 'నర్తనశాల' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత డాన్స్ పరంగా, యాక్టింగ్ పరంగా ఇలా అన్ని రకాలుగా నాలో చాలా ఇంప్రూమెంట్ వచ్చింది. 'నర్తనశాల' సినిమా తర్వాత తిరుపతి నేపథ్యంలో ఉన్న ఈ సినిమా కథ వినగానే నాకు నచ్చింది. అంతేకాదు నాకు తిరుపతితో ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉంది. ఈ సినిమా చేయడం వలన అవకాశాలపరంగా నాకు పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం ఒక ఎత్తయితే, గీతాఆర్ట్స్‌లో సినిమా చేసే అవకాశం రావడం మరో ఎత్తు. ఈ బ్యానర్‌లో చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంది. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఈ సినిమాలో నేను దర్శన పాత్రలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటించాను. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులందరినీ కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా కోసం షూటింగ్ మధ్యలో, షూటింగ్ తర్వాత కూడా సినిమా ప్రమోషన్‌లో భాగంగా మూరో శ్యామ్ లాంటి సీనియర్ యాక్టర్‌తో రీల్స్ చేయటం చాలా సంతోషంగా అనిపించింది.
నేను మరాఠి అయినా నాకు తెలుగు సినిమాలు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే తెలుగు సినిమాలు మంచి కంటెంట్‌తో పాటు కమర్షియల్ యాంగిల్‌లో (ప్రేక్షకులందరినీ అలరిస్తాయి. ఇలా చేయడం చాలా రిస్క్ అయినా ఫాలెజింగ్‌గా తీసుకుని చాలా చక్కగా తెరకెక్కిస్తారు. అయితే మరాఠీ సినిమాలు ఇందుకు భిన్నంగా ఉంటాయి. అక్కడ సినిమాలు కమర్షియల్‌గా కాకుండా ఎక్కువ రియలిస్టిక్‌కు బేస్ చేసుకొని సినిమాలు తీస్తారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఒక సినిమా కోసం కథాచర్చలు నడుస్తున్నాయి. అలాగే తమిళంలో ఓ సినిమా, హిందీలో ఓ సినిమా చేస్తున్నాను' అని కశ్మీర అన్నారు.

'కేసీపీడీ' చిత్ర ఫస్ట్‌లుక్

కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌ప్రైజెస్ పతాకం పై గోదావరి రెసార్టెంట్ దుబాయ్ సహనిర్మాణంలో గౌతమ్ మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తికేరెడ్డి, వరుణ్ దగ్గుబాటి నిర్మాతలుగా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడీ' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసింది.
ఈ ఫస్ట్‌లుక్‌లో మార్నింగ్ షూటింగ్ స్టార్ట్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచన ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.
తనీష్ అల్లాడి, (శ్రీరామ్ రెడ్డి, దాసరి విడిఎన్ (బంటి), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పాసల, దివ్య దిల్‌కర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకుపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

ఉపేంద్ర, శ్రియా

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది.
ఈ సినిమా ట్రైలర్ సాంగ్‌ను ఇటీవల విడుదల చేశారు.

గిరిజన గోసే...

'రా'వణుడి గిరిజనాభ్యుదయం..', 'జడి ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్గమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కనబడుతున్నాయి.

ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అనే చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం.

విద్య వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు సైతం పైపైకి ఎగబాకుతాయి. కానీ బడ్జెట్‌లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక ఆటవీ ప్రాంతాల్లోని గిరిపుత్రుల సంగతి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆమ్రాబాద్ ఆటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్సు రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్సయింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అవివి బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇవ్వటికీ ఆ జిల్లాలో ఆసలు కేటాయింపులున్నా, అవి ఖర్చు చేయకపోవటం, ఫలితంగా ఆదివాసీలు పడుతున్న గోసను ఏకరువు పెట్టే కథనాలు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75ఏండ్లు దాటినా ఇప్పటికీ అనేక గిరిజన తండాలు, ఆదివాసీ పల్లెల్లో మలేరియా, ప్రైపాయిడ్ జ్వరాల పడి అమాయకులు మృత్యువాత పడుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఇక్కడే పాలకుల వైఫల్యాలు మనకు కొట్టొచ్చినట్టు



తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.89,838 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. 2014-15లో వారికోసం రూ.4,539 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అన్న చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సినిలైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం (ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కారు ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వానీనత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అట్టడుగున ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎలాంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అవి సత్ఫలితాలనిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలో ఎస్సీలు, ఎస్టీల అభివృద్ధి కోసం ఏ సహేతుకమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించుకోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్లుగా... 'గిరిజనాభ్యుదయం...' సార్థమవుతుంది. లేదంటే మన రాతలు రాతలు గానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

సంపాదకీయం

'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురణకొస్తుంది. ఆశయం కోసం అంకితమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ ర త్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి సాధన కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మత గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల శక్తివంతమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి.

ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులున్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేల్కొలుపులూ ఉంటాయి. ఆలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇప్పుడిది 'ఎరపుస్తక దినోత్సవం'. ఎరువంటే విప్లవ పిల్లాం. మార్పునకు సంకేతం. వుస్తకాలలో ఎరువు వుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది వుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర వుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న అశేష ప్రజాసికపు ఆలోచనల అనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అనలు కారణాలేమిటో తెలిపి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యాన్వేషణ ద్వారా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా నిరర్థకించుకొంటూ సామూహిక పఠనం చేపడు తున్నారు. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహోన్నత ఆశయంతో ఈ పఠన దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భవ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చైతన్యాన్ని అందించడం ఈ ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి సిద్ధాంత పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో వుస్తక రూపంలో ప్రపథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరువున ఈ ప్రణాళికను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు చేసిన పోరాటంలో ప్రణాళికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాఖ్యానించటం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి వుస్తకం ఇది. ఈ ఒక్క వుస్తకం అశేష శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగుపాటు ధ్వనించింది. ఆ వుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ భవిష్యత్తును వెలుదించాయి. కానీ అది కేవలం 23పేజీల వుస్తక మాత్రమే.

'కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పాట్ల విస్తు చూపించింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అవసవ్యతలను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణను, ఒక కొత్త ఆశను అశేష జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించు కోవటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలో చదువుకోవటానికి, విజ్ఞానం పొందటానికి, వరుసగా నంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్ట్‌వర్డ్ వుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతిని చిహ్నంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఆ మరునటి రోజును ఎర వుస్తక పఠనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్లుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు.

కె ఆనందాచారి

టునీషియాలో ఛోక్రీ బెలాయిద్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరిల్లె ఫ్రాంకోను, జోర్డాన్‌లో నాహెద్ హటర్‌ను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రమరణ సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లివర్) ఐయూఎల్‌పి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిరహ్హించాలని పిలుపునిచ్చింది.

మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరించిపోతున్నది. జర్నలిస్టుల మీద, రచయితల, కళల మీద, కళాకారుల మీద, సినిమాల మీద, కళారూపాల మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మాద దానికి ఆనరాగా నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనలకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాలను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నపుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచ్చింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. బురదలో బొర్లమని సెలవిచ్చింది. ఇప్పుడు గోవును కౌగిలించుకొమ్మని ఆదేశించింది. పీటర్సన్‌లకి వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇప్పుడిక మౌన్ని పీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్ డేను పురస్కరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయన చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి త్యాగాలను, వారి ఆలోచనలను, ఆనుభవాలనూ చదవాలి. ప్రేరణనూ స్ఫూర్తినీ పొందాలి.

ఈ ఫిబ్రవరి 21న రెడ్‌బుక్‌డేను భగత్‌సింగ్ ఆలోచనలను జీవితాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకాలను కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచనల అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోను అగ్రగణ్యుడి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనారులలో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాని కలిగి ఉన్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఆయన సహచరులకు మన దేశంలో గల బ్రహ్మణ్యవాదుల పేరు ప్రతిష్ఠలను రకరకాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసపరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని చెప్పిన ప్రముఖ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్ర్యమూ వారసత్వమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించు కోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధ లతో, అసత్యాలతో చరిత్రను నిర్మించలేరు. స్వాతంత్ర్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలను మనకంద చేయాల్సిన అవసరం నేడున్నది.

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురణకొస్తుంది. ఆశయం కోసం అంకితమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి సాధన కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మతం గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల శక్తివంతమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి. ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని ఆయన అంటారు. ప్రజలు మన్సుతిన్న పాములా పడివుండేట్లు జీవించుటకూ అలా తమ వర్గాలను సిజ జీవితంలో సమర్థుల చేతుల్లో పావులా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని విసియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల ఆశ్లక వభ్రనే సృష్టించుబడిందని, తన చుట్టూ వున్న సమాజ చాతవరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అధీనంలో ఉంచుకోవడంలో విఫలమైనవుడు దేవుడు మానవునికి ఒక ఉపయోగకరమైన సాధనం కాగలడు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబరిచారో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీల. ఆయన ఉగ్రవాద చర్యల నుండి మార్క్సిజం వైపునకు మరలడం ప్రాంరంభైన తర్వాత విపరీతంగా వుస్తకాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైన తనకు లభ్యమైన గ్రంథాలన్నింటిని అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనూ సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరులు చేత చదివించడమూ చేశాడు. "సిద్ధాంతం అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది" అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్నా, కళలన్నా మంచి అభిరుచి. మంచి హాస్యప్రియుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ వీరుని జీవన గమనాన్ని చూసి, ఆతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వుస్తకం భగత్‌సింగ్ జీవితాన్ని, ఆతని ఆలోచనలను ఎంతో ఆద్యతగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా విప్లవ వీరుని చదవడం మహోత్తేజాన్ని అందిస్తుంది. మతతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనల ప్రబలుతున్న సందర్భంలో స్వాతంత్ర సమరయోధుల, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగతమవుతుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన ఆచరణకు స్ఫూర్తినిస్తాయి.

రెడ్‌బుక్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవడం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయన చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్, ఆలోచనలు మనకి అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చ్ 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవితం భగత్‌సింగ్‌ది. మన ఆచరణకు ఆలోచనకు పదును పెంచుతుంది. ఇదొక ఆధ్యయనోత్సవం కుటుంబ కుటిల త్వాలపై, అబద్ధాలపై, అసత్యాలపై చేసే అక్షర యుద్ధం. ఫుస్తకం చదివితే చదువుకోనేమే కాదు, సమాజ చుష్టతాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

సెల్: 9948787660



వార్తలందు ధరణి వర్తిల్లు

కె శాంతారావు
9959745723

శిష్యుడు: చూశారా చూశారా గురువుగారూ.. 'నవిప్రోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇప్పుడికి కేంద్రం సరసాని బీబీసి వార్తా సంస్థపైనే ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తుంది. పైగా అవి దాడులు కాదు ఉత్తుత్తి సర్వేలే అని అబద్దాలు ఆడుతుంది. ఎంతనాటకం?

గురువు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడి గందరగోళానికి లోనవుతున్నపుడు నీ మాటలే చెప్తున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతలైనా ప్రజల మేలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాల్సిందే.

శిష్యుడు: ఈ ఐటీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

గురువు: ఇందులో రహస్యం ఏముంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై సుప్రీంకోర్టు ప్రధాని మోడీకి క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇప్పుడు ఇలా ఆధాంలాలు.. ఆదీ ఒక విదేశీ వార్తా సంస్థ, ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీజేపీ మండిపోతున్నది.

శిష్యుడు: పుడు మీద కారం చల్లినట్లు ఉంటుంది కదండీ.

గురువు: వేరే చెప్పాలా. 'ఇండియా', ది మోదీ క్వశ్చిన్ పేరిట రెండు భాగాలుగా బీబీసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కల్పితంగా మోదీ పాత్ర ఉందని బీబీసి తేల్చేసింది. మోదీ గూడుపుఠాణి, గూడుకట్టిన మత విద్వేషాన్ని నిర్ధారించగా ఎండగట్టింది. ఇది తక్కువేలేనే ఇప్పుడీ దాడులు. ఇంతకు ముందు ఈ బీబీసి డాక్యుమెంటరీలను ట్విటర్ వంటి వేదికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.

ఆయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి పప్పులేవీ ఉడకవని తగ్గరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధించలు, హెచ్చరికలు చెల్లిపోని కొద్దీ, వాటిని సామూహికంగా చూడటం యావ హక్కుగా భావించింది ప్రజాసీకం. ముఖ్యంగా విద్యార్థిలోకం, ఢిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోదీకి ప్రతిచనాలు విసిరింది.

శిష్యుడు: ఆ.. ఆ.. ఇంత తతంగం జరిగిందా గురువుగారూ...

గురువు: లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధారణలు జరిగాయి. (ప్రగతిశీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇప్పుడు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోదీని నిట్టనిలువునా బోనులో నిలబెట్టి దోషిగా చూడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రక్క మోదీ ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం అంతా పటాపంచలైంది.

శిష్యుడు: అదా సంగతి.

గురువు: శిష్యా! మనం ఎప్పుడూ మీడియానను రెండు విధాలుగా చూడాలి ఉంటుంది. ఒకటి పాలకవర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వేసేరుతో జరుగుతున్న ఈ దాడుల్ని భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికారపార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియాను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. ఆలాగే జర్నలిస్ట్ ప్రొటక్ట్ కమిటి, పిపిల్స్ విత్తౌట్ బోర్డర్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ దాడుల్ని తప్పుపడుతున్నాయి.

శిష్యుడు: కోతిపుండు బ్రహ్మ రాక్షసి అయిందన్న మాట.

గురువు: అన్నమాట కాదు. ఉన్నమాటే. అంతలేసి ఆదాని ఆర్థిక మహకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని ప్రక్ష మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు లెబులల బీజేపీ ప్రభుత్వం మరోప్రక్క ఇలా బీబీసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విపక్షాలపైనా, మీడియాపైనా ఇలా కక్షపూరిత దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి. ప్రశ్నించాయి.

శిష్యుడు: ఆలానా గురువుగారు. చెప్పండి.. చెప్పండి..

గురువు: ప్రజా తంచుకుండలో దెబ్బలకు కొదవా అన్నట్లు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించాన్ని ఇప్పుడు యావత్ ప్రపంచం సున్నగాం తిలకిస్తున్నది. మోదీ కతంకిత చరిత్రలో ఈ బీబీసిపై దాడి మరో నిరంకుశ పర్వం అయింది.

శిష్యుడు: ఎలా.. ఎలా.. ఎలా...

గురువు: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బీబీసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేండ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచ మంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బీబీసికి ఉన్నారు. ఏతేశంలో లేనంతగా మన దేశంలోనే ఆరున్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూ ఉన్నది. బీబీసిలో ప్రచారమైంది నిజమైన నిఖార్సైన వార్త అనే అభిప్రాయం ఎల్లెడలా ఉన్నది. అందుకే సత్య నిష్ఠ గలిపుట్టు ఏనాటి నుండో ఒక లోకోక్తిగా ఉటంకిస్తున్నారు.

శిష్యుడు: ఏమని?

గురువు: 'వార్త లందు ధరణి వర్తిల్లు' అని.

గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.బి. (ఐడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. ఈ కంపెనీ అధికారికంగా వసూలు చేయవలసిన



సంగీరెడ్డి హనుమంతర

జనపనం - జనపరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
ఖమ్మం
5
గురువారం 16 ఫిబ్రవరి 2023

అడ్‌హాక్ పద్ధతిలో పదోన్నతులకు డిమాండ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పదోన్నతుల నిర్వహణకు అంటంకం లేని ధృష్ట్యా అడ్ హాక్ పద్ధతిలో (తాత్కాలిక) ఉద్యోగోన్నతి కల్పించి,విద్యారంగంలో సంక్షోభాన్ని నివారించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, పాయపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో అడ్ హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించారని, ప్రస్తుతం కూడా అదే విధంగా ఇవ్వటం వల్ల పాఠశాలల్లో ఖాళీల భర్తీ అవ్వటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై కోర్టులో కౌంటర్ దాఖలు చేసి బదిలీలు నిర్వహించటకు చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ను యథావిధిగా కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. ఏడున్నరేళ్ల నుండి పదోన్నతులు, నాలుగున్నరేళ్ల నుండి బదిలీలు లేక విద్యారంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. విద్యారంగ సంక్షోభాన్ని, ఉపాధ్యాయుల అసంతృప్తిని తొలగించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ని యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఎర్రుపాలెం

విద్యార్థులు దుర్రసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని, వినయ విధేయతలతో మెలుగుతూ చదువు పట్ల అంకిత భావం కలిగి, గురువులు యందు సద్భావం కలిగి మెసలుకోవాలని, ఉన్నత చదువులు చదవాలని ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని వేమిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ దాత వేమిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువులో ప్రతిభ కన బరిచిన ప్రభు, దివ్యీతల వారికి నగదు బహుమతులను అందించారు. ఏకరూ ప దుస్తులు, నోటు పుస్తకాలు, పెన్సులను పంపిణీ చేశారు. వదవ తరగతి విద్యార్థులకు బ్యాగులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శీల జయలక్ష్మి, ఎంఈటీసీ సభ్యులు సంక్రాంతి కృష్ణారావు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ బస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ- ఖమ్మనుూరులో

పాఠశాల బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ లోని ఓ ప్రయివేటు పాఠశాల బస్సు బుధవారం సాయంత్రం విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లేందుకు మండలంలోని గొల్లగూడెం వైపు వెళ్లగా ఎదురుగా క్రాస్ రోడ్డు వద్ద ఓ లారీ పెనుక నుంచి బస్సును ఢీకొంది. ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. విద్యార్థులను బస్సులోంచి దించి తరువాత మరో వాహనంలో వారిని ఇళ్లకు పంపించారు. స్కూల్ బస్‌ను లారీ ఢీకొట్టగా ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది,స్థానికులు శాంతించారు.

వ్యాకుల మాత వజ్రోత్సవం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మండల పరిధిలోని బగిగంద్రపాడు గ్రామంలో గల వ్యాకుల మాత వజ్రోత్సవం, పునఃప్రతిష్ఠ మహోత్సవం విచారణ గురువులు ఫాదర్ తలపనేని ఆంతోని ఆధ్వర్యంలో వరంగల్ పీఠాధి పతులు, ఖమ్మం పీఠం అపోస్టోలిక్ పాలన అధికారి ఉదుముల బాల, విశ్రాంత పీఠాధిపతులు నల్లగొండ పీఠం గోవింద జోజి వజ్రో త్సవ వేడుకలను దివ్య బలి పూజను ఘనంగా నిర్వహించారు. వారిని ముందుగా గ్రామ శివార నుండి కనక తప్పట్లు, చెక్క భజన, కోలాటం, దప్పులాట, బ్యాండ్ మేళంతో గ్రామ వీధులు వెంట దేవాలయం వరకు స్వాగతం పలికారు. అనంతరం నూతన ముఖ ద్వార మును యరపల రాఘశేఖర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు యరపల శ్రీనివాస్‌రెడ్డి, కవితతో కలిసి ప్రారంభించారు. నూతన దేవాలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విచారణ గురువులు ఫాదర్ లక్ష్మీ శెట్టి ప్రవీణ్, మేడర్ జయరాజు, మలమంటి ఏసురత్నం, బజ్జక్, సిస్ట ర్స్, సంఘస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా

17న భారీ బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వైరా

తొమ్మిది 17వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామం నుంచి వైరా పట్టణం వరకు భారీ బైక్ ర్యాలీ మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాజాల వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరుకానున్నారని తెలిపారు. ట్రెసిమీట్‌లో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీటీ కే రత్నం, జడ్పి కోఆప్ట్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆమరనేని మాధవరావు, సీనియర్ నాయకులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య మద్దెల రవి, కోఆప్ట్ సభ్యులు అవుల సురేష్, షేక్ బీభ సాహెబ్, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్ పాల్గొన్నారు.

నాటు సారా విక్రేతకి జైలు శిక్ష

నవతెలంగాణ-కామేపల్లి

బేకులతండా గ్రామానికి చెందిన బానోత్ విజయకు తహసీల్దార్ కోట రవి కుమార్ 141 రోజుల జైలు శిక్ష విధించారు. నిందితురాలు నాటు సారా అమ్ముతూ గతంలో పట్టుబడగా ఎక్సైజ్ అధికారులు ఆమెను బైండోవర్ చేశారు. మళ్ళీ గతనెల 30న సారా అమ్ముతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా తహసీల్దార్ కోట రవి కుమార్ ఆమెకు ఒక లక్ష రూపాయల జరిమానా విధించారు. అయితే నిర్ణీత గడువులోగా జరిమానా చెల్లించకపోవడంతో విజయకు 141 రోజుల జైలు శిక్ష విధించగా ఎక్సైజ్ ఎస్సై రమణ, సిబ్బంది ఆమెను ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

రానున్న ఎన్నికల్లో జేఈఈను మళ్ళీ మూడోసారి సీఎంగా గెలిపించుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను అధ్యతంగా అమలు చేసుకోగలుగుతామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లబల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా, కామేపల్లి తదితర మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా మండలాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ , పార్టీ వైరా, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బాజాలు వెంకటేశ్వర్లు, బాళ్లపొయిన పీరన్న, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, కొజిజర్ల సొసైటీ చైర్మన్ చెరుకుమల్ల రవి, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు చిర్రరు సింహాద్రి యాదవ్, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ఎం. శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేశ్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని మండలం కేసుబ్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబురెడ్డి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

ఎర్రుపాలెం జిల్లా పరిషత్ పాఠశాల 10వతరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ మోహనరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు తెలిపారు. ఈ నెల 15వ తారీకు నుండి సాయం కాల సమయంలో స్టడీ అవర్‌లో అల్పాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

కెవిఏఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిపాటి మనోహర్

నవతెలంగాణ- ఖమ్మం

అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని కెవిఏఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణను నిరసిస్తూ, అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని కెవిఏఎస్, ఇతర సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కెవిఏఎస్ జిల్లా నాయకులు బొట్ల సాగర్, కుక్కల సైదులు, కొమ్ము శ్రీనివాసరావు, గుమ్ముడి వీక్షణ, మట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : భారత రాజ్యాంగాన్ని తొలగించి మనుస్మృతిని అమలు చేయడమే ఆర్ఎస్ఎస్, బిజెపి లక్ష్యమని కుల వ్యవస్థ పునరేక పోరాట సమితి (కెపిఏసి) రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్య నారాయణ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం మనుస్మృతి గ్రంథాలను తగలబెట్టారు. కార్యక్రమంలో కెపిఏస్ నాయకులు ఆరేంవుల ఉపులయ్య, మిరియాల సాయయ్య, వెలుకరు వుల్లూరు, ఏపూరి వర కుమార్, వెంకట్, నారాయణ, పిడమర్తి కృష్ణ, గజేష్, లాలమ్మ, మరియమ్మ, వెంకటేశ్వర్లు, అరుణ్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలని
ఒత్తిడి చేస్తే ఆత్మహత్యలు చేసుకుంటాం

- పంచాయతీలో అన్ని రకాల పనులను నిలుపుదల చేస్తాం
- గ్రామ పంచాయితీలకు వెంటనే నిధులు విడుదల చేయాలి : మండల సర్పంచులు
- సర్పంచుల అందోళనకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా గ్రామపంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించాలని తమపై ఒత్తిడి చేస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని దానికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత అని మండల సర్పంచులు హెచ్చరించారు. మండల సర్పంచులు బుధవారం గ్రామపంచాయతీలకు వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీటీ, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, తహసీల్ నరేంద్రరావు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా అభివృద్ధి పనులు ఎలా చేయాలని ప్రశ్నించారు. గ్రామపంచాయతీలకు విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు చేస్తున్న అందోళనకు సీపీఐ పూర్తిస్థాయిలో మద్దతు, సంపూర్ణభావం తెలుపుతుందన్నారు. గోవిందరావుల ఏ, ఆళ్లపాటి సర్పంచుల భాగం శ్రీనివారావు, మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ 8 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయటం లేదని, దీనివలన తాము ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులను విడుదల చేయకుండా తమపై విద్యుత్ బిల్లులు చెల్లించాలని, అభివృద్ధి పనులు చేయాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తుందని, దీనివల్ల తాము మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని అందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించాలని అధికారులు ప్రతిరోజు తమపై ఒత్తిడి చేస్తున్నారని, ఈ విధంగా తమపై ఒత్తిడి పెంచితే మండల పరిషత్ కార్యాలయం ముందు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. గ్రామపంచాయతీలకు చెల్లించవలసిన నిధులను విడుదల చేయకుండా తాము మాత్రం ప్రభుత్వానికి చెల్లించవలసిన విద్యుత్ బిల్లు చెల్లించాలని ఒత్తిడి చేయటం ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. ఒక్కొక్క సర్పంచ్ ఐదు లక్షల నుంచి 30 లక్షల వరకు గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేసి ఉన్నామని, కానీ ఎనిమిది నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయకుండా తమను అప్పుల పాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం, అధికారులు అభివృద్ధి పథ వద్దీలకు తీసుకువచ్చి పంచాయతీలలో అభివృద్ధి పనులు చేశామని, కానీ ప్రభుత్వం సకాలంలో చేసిన అభివృద్ధి పనులకు కూడా నిధులు విడుదల చేయకపోతే గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా జరుగుతుందని వారు ప్రశ్నించారు. బుధవారం నుంచి గ్రామపంచాయతీలలో అన్ని రకాల పనులను నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. ట్రాక్టర్‌కు కనీసం డీజిల్ కూడా పోయించలేని పరిస్థితిలలో సర్పంచులు ఉన్నారంటే వాస్తవ పరిస్థితులను ప్రజలు, ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంపై అధికారులు సర్పంచులకు మాయమాటలు చెప్పి బిల్లులు కట్టిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అధికారులు వాస్తవాలను అర్థం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా నేటికి 11 గ్రామపంచాయతీలు గ్రామపంచాయతీలలో నిధులు లేక విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్నారు. అదే విధంగా ప్రతినెల గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు వాయిదాలు (ఈ ఎం ఐ) చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా వాయిదాలు ఎలా చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎనిమిది నెలల నిధులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల మండల సర్పంచులందరం మండల పరిషత్ కార్యాలయం ముందు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం, పెద్ద బీరవల్లి, మోటామర్రి, చిరునోముల, చొప్పకట్లపాలెం, జానకిపురం సర్పంచులు సాధినేని చంద్రకళావతి, ఆళ్ల పుల్లమ్మ, తేజినేని ఇందు, ముంకరావు వరి, ఎర్రంశెట్టి సుబ్బారావు, చిలక వెంకటేశ్వర్లు, గార్లపాటి సర్పంచ్ భర్త దారెల్లి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యాలు వివరాలు:

మండలంలో గ్రామపంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేయవలసిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. మోటమర్రి సర్పంచ్‌కి 18 లక్షలు, నారాయణపురం సర్పంచ్‌కు రెండున్నర లక్షలు, చొప్పకట్లపాలెం సర్పంచ్‌కి 10 లక్షలు, జానకిపురం సర్పంచ్‌కి నాలుగు లక్షలు, పెద్ద బీరవల్లి సర్పంచ్‌కి రెండున్నర లక్షలు, చిరునోముల సర్పంచ్‌కి 13 లక్షలు, గోవిందాపురం ఏ సర్పంచ్‌కి మూడున్నర లక్షలు, గార్లపాడు సర్పంచ్‌కి నాలుగు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి ఉంది.

20 రోజులుగా మోటమర్రికి మిషన్ భగీరథ నీళ్లు బంద్

పట్టించుకునే వారే కరువయ్యారు

సర్పంచ్ కేతినేని ఇందు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని మోటమర్రి గ్రామపంచాయతీకి 20 రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల బంద్ అయ్యాయని, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని మైమరిపించే విధంగా ఎండలు ఉన్నాయని అయినా అధికారులలో ఏమాత్రం చలనం లేదని ఆమె విమర్శించారు. మాట మరి గ్రామపంచాయతీకి 20 రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల బంద్ కావటంతో గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఆవస్థలు పడుతున్నారని ఆమె తెలిపారు. మండల పరిషత్ సర్వసాధ్య సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు ఎంతో గొప్పగా ప్రతిరోజు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల అందిస్తున్నామని గొప్పలు చెబుతారని, కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతుందని ఆమె తెలిపారు. 20 రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల రావటం లేదని, అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని, మిషన్ భగీరథ అధికారుల పనితీరు ఇలా ఉందని ఆమె తెలిపారు. ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్లపై ఆధారపడి ఉన్న గ్రామస్తులు 20 రోజులుగా నీళ్ల రాకపోతే ఎమి తాగాలని ఆమె అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే నీటి సరఫరా చేయకపోతే గ్రామస్తులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు.

జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు బోనకల్ క్రీడాకారులు

నవతెలంగాణ - బోనకల్

41వ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ముగ్గురు బోనకల్ క్రీడాకారులు ఎంపికైనట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెజిళ్ల సురేష్, జిల్లా కార్యదర్శి బొంత శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, కోచ్ అమరేసి లింగయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. 41వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలు తమిళ 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో రైల్వే స్టేడియం నందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బి.సాహిత్ ఎంపికైంది. ఈమె చింతకాని మండలం నాగలవంచలోని శ్రీ ఆదర్శ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతుంది. సహస్ర సబ్ జూనియర్, సీయర్ స్థాయిలో జరిగిన వలు పోటీలలో పాల్గొన్నది. రైట్ బ్యాక్ క్రీడాకారిణిగా ప్రతిభ కనపరుస్తూ స్టార్ క్రీడాకారిణిగా రాణిస్తుంది. అనేకసార్లు జరిగిన జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ వచ్చింది. బోనకల్ గ్రామానికి చెందిన ఎం శ్రీని చిరునోములలో గల సెయింట్ మేరీస్ హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతుంది. పలుసార్లు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొంటూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుంది. సెంటర్ ఫ్లేయర్‌గా రాణిస్తుంది. పి.హర్షిని మండల కేంద్రంలో గల జీఎస్ డబ్ల్యూఆర్‌ఎస్‌లో పదవ తరగతి చదువుతుంది. చదువులో రాణిస్తూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో కూడా ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారిణిగా రాణిస్తుంది. రెండేళ్ల నుంచి బాల్ బ్యాడ్మింటన్‌లో కఠోర శిక్షణ పొందుతుంది. ఐదు సార్లు జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ వస్తుంది. బోనకల్ మండలం బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు పుట్టినిల్లుగా మారిపోయింది. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ అనగానే మొట్టమొదట రాఘవాపురంలో అందరికీ గుర్తుకు వచ్చేది బోనకల్ మండలం కావటం విశేషం. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఈ క్రీడాకారులకు నాగలవంచ ఆదర్శ హై స్కూల్ యాజమాన్యం చావా అరుణ్ కుమార్, బోడపూడి కిరణ్ కుమార్, టిఎసీడబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపల్ బుక్య పార్వతీ, పిఈటి రేఖాదేవి, పిఈటి సంధ్యారాణి, సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

గిరిజన సంఘం మహాసభలను జయప్రదం చేయండి

ప్రచార కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-వైరా

తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా మూడవ మహాసభలు ఉద్యమ కేంద్రం కారేపల్లిలో ఈనెల 25 26న జరుగుతున్న సందర్భంగా మహాసభల విజయవంతం కొరకు రూపొందించిన ప్రచార కరపత్రాన్ని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బుధవారం ఆవిష్కరించారు. ఆదివారం 25న జరిగే ప్రదర్శన ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్ర మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న గిరిజన సంఘం జిల్లా మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 25న జరుగు గిరిజన సంస్కృతి సంప్రదాయాల తో జరుగు ర్యాలీలో అందరూ పాల్గొని ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు, ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, బానోత్ హరిచంద్, తేజావత్ కృష్ణకాంత్, బాదావత్ రమేష్, బానోత్ చరణ్, ప్రసాద్, మరియు వైరా మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంతర్రాజీయ కరాటే పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు అంతర్రాజీయ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ పతకాలు సాధించినట్లు గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ టివి. అప్పారావు తెలిపారు. ముంబాయిలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థులలో వి.మాన్య సాత్విక్ మొదటి స్థానాన్ని, కే.విశిక్ తేజ్ రెండవ స్థానాన్ని గెలుపొందుతూ కనబర్చి గోల్డ్ మెడల్ పతకాలు సాధించి మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. మొత్తం 9 మేళా నుండి వచ్చిన విద్యార్థులలో గీతాంజలి స్కూల్ స్టాఫ్ కలిసి అభినందించారు. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ముదిగొండ

వెంకటాపురం గ్రామానికి చెందిన సూరపల్లి మణెమ్మ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆమెకు సొసైటీలో రుణం ఉండటంతో రూ లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరు అయినది. సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి బుధవారం కార్యాలయంలో మృతురాలు కుమారుడు గోపికి బుధవారం ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, సీతవో కె.వెంకటరత్నం, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం కళ్ల అద్దాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని ప్రజలు, ఉద్యోగులు, ప్రయాణికులు సద్వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతి, రిజినల్ మేనేజర్ ప్రభులత, డిజినల్ మేనేజర్ శ్రీనివాస్, గిరిసింహరావు, ఆసిస్టెంట్ మేనేజర్ రామయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో సాయిబాబా మందిరం వద్ద గురువారం నుండి కంటి వెలుగు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వెలుగు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైరా మున్సిపాలిటీ ఐదో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత ప

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
6
ఖమ్మం
గురువారం 16 ఫిబ్రవరి 2023

మతతత్వ బిజెపి విధానాలను తిప్పికొట్టండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మతతత్వ బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం వేంకెనాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ బీజెపి పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని, మతతత్వ చర్యలను సామాజిక ఉద్యమకారులు, మేధావులు అందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పద్మనాభం సుధాకర్, తుళ్లూరి నాగేశ్వరరావు, ఆంగిరేకుల నరసయ్య, పప్పుల ప్రసాద్, వర్ధమాని పీరన్న, బింగి రమేష్, కొత్తపల్లి వెంకన్న సన్నాయి ఇంద్రసేనారెడ్డి, దాసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటప్పయ్య ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

ప్రముఖ న్యాయవాది పిండిప్రోలు గ్రామ వాస్తవ్యులు టి వెంకటేశ్వర్లు తండ్రి సిపిఎం సీనియర్ నాయకులు టి. పెద్ద వెంకటప్పయ్య ఆశయాలను కొనసాగిస్తామని పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో పెద్ద వెంకటప్పయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు, సిపిఎంఎల్ ప్రజాపంథ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, మాజీ పంచాత లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్ల రవీందర్, చామకూరి వెంకన్న, సిపిఐం కార్యదర్శి వర్గ సభ్యులు పద్మనాభం సుధాకర్, తుళ్లూరి నాగేశ్వరరావు, పప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత తనిఖీ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి కస్తూర్బాగాంధీ, మోడల్ స్కూల్ లలో బుధవారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ ఆహార పదార్థాల తనిఖీ చేశారు. జిల్లాలోని వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పీపీ.గౌతమ్ ఆదేశాలతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాణ్యతను పరీక్షించే ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ వాహనం ద్వారా విద్యాలయాలలో తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వఉన్న నిత్యావసర వస్తువుల నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు. పాల నాణ్యతపై పరీక్షలు చేశారు. లాబ్ పరీక్షల కోసం శాంపిల్స్‌ను సేకరించారు. వసతి గృహాల్లో వంటలు వండుతున్న క్రమంలో సిబ్బంది తీసుకున్న జాగ్రత్తలను గమనించి తగు సూచనలు చేశారు. విద్యార్థులతో ఆహార నాణ్యతపై ఆరా తీశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంట ప్రిన్సిపల్ మహమ్మద్ అక్తర్, స్పెషల్ ఆఫీసర్ రూన్‌సోజన్, మల్లికార్జున్, విజయ్ పాల్గొన్నారు.

రైతు మృతికి భట్టి నివాళి

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లిలో ఇలవల వెంకటరెడ్డి(61) అనే రైతు గ్రామంలోని గత ఏడాది డిసెంబర్‌లో భూమిబాధలతో ప్రభుత్వుల చేతిలో దాడికి గురై చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. వెంకటరెడ్డి మృతదేహాన్నిసీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వున్నాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి వందిరి అంజయ్య, నాయకులు బుల్లెట్ బాబు, పల్లపాటి కృష్ణ, మట్టా బాబురాంరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ- కల్లూరు

మండల పరిధిలోని పెద్ద కోరుకొండ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఎస్సై రమ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అందులో 27.5 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వాహనంను పోలీస్ స్టేషన్ కి తరలించారు.

ఏ పార్టీ వచ్చినా కలుపుకుపోతాం

మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హన్మంతురావు

నవతెలంగాణ- ఖమ్మం

కాంగ్రెస్తో కలిసి పనిచేస్తానంటే ఏ పార్టీ వచ్చిన కలుపుకుపోతామని మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మంలోని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో పొత్తులపై రాహుల్ గాంధీ చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నామని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇస్తామని అన్నారు. రాజీవ్ రోజుల్లో కట్టిలాగ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్, వైరా నియోజకవర్గ పిసిసి సెంబర్ వర్డ్ నారాయణరావు, ఏఐఎఫ్ రవికుమార్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

జాజిరి శ్రీనివాస్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ- సత్తుపల్లి

సీపీఐ(ఎం) సత్తుపల్లి మండల కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్‌కు మాతృ వియోగం కలిగింది. శ్రీనివాస్ తల్లి కాంతమ్మ (72)కు సోమవారం గుండెపోటు రావడంతో హుటాహుటిన ఖమ్మంలోని మమత హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్రమంలో బుధవారం ఉదయం 11గంటల సమయంలో మళ్లీ గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. శ్రీనివాస్ స్వగ్రామం కామేపల్లి మండలం ఆదివి మద్దులపల్లిలో గురువారం 10గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్ తల్లి మరణవార్త తెలిసిన నవతెలంగాణ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి టీనీని బాలకృష్ణ, సీపీఐ(ఎం), అనుబంధ సంఘాల నాయకులు మోరంపూడి పాండురంగారావు, రావుల రాజబాబు, కొలికపోగు సరేశ్బాబురావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌ను ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

కేసీఆర్, సంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ- సత్తుపల్లి

సిద్దారం గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాలును మంజూరు చేయించిన ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్యతో పాటు మంజూరు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు ఆ గ్రామ సర్పంచ్ నల్లంబి ఉదయలక్ష్మీజానకిరాం ఆధ్వర్యంలో బుధవారం పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉదయలక్ష్మీజానకిరాం, ఎస్సీ కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా కమ్యూనిటీ హాలుకోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంద్ర ప్రత్యేక చొరవ చూపించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25లక్షలు మంజూరు చేయించడంపై ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రజలు సంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రభాకరరావు, ఉప సర్పంచ్ కంచర్ల రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, సాదు రామవులు, జి.కృష్ణయ్య, రామకృష్ణ, మహేశ్, నాగరాజు, కిశోర్, కిశోర్, వెంకటేశ్వరరావు, శ్రీను, సాదు జానకిరామ్ పాల్గొన్నారు.

మిట్టపల్లి క్వాత్ స్టోర్‌ను పరిశీలించిన సిపిఐ (ఎం) నాయకులు

నవతెలంగాణ- వైరాటౌన్

పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మిట్టపల్లి క్వాత్ స్టోర్‌లో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. క్వాత్ స్టోర్‌లోని బట్టలు చాలా వరకు కాలిపోయినవి. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిన మిట్టపల్లి శ్రీనివాసరావు క్వాత్ స్టోర్‌ను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంత రాంబాబు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు బోడపట్ల రవీందర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదం వలన సుమారు 20 లక్షల రూపాయలు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ- కూసుమంచి

మండలంలోని గట్టుసింగారం గ్రామంలో బుధవారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర మొక్కజొన్న పంటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని, ఈ కత్తెర పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పోర ఏర్పడుతుందన్నారు. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకునుదులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్ఛుకున్న ఆకులో వరుసగా రంధ్రాల ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో గట్టుసింగారం ఏఈఓ వంశీకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్‌టీపీ కార్యాలయం ప్రారంభం

హాజరుకానున్న వైఎస్ విజయమ్మ

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మండలంలోని పెద్దతండా పరిధిలోని సాయిగణేష్ నగర్ కాలనీలో నిర్మించిన వైయస్సార్ టీపీకార్యాలయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ చేతుల మీదుగా గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు అధిక సంఖ్యలో

హాజరై విజయవంతం చేయాలని కోరారు..

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీకోత..

రాష్ట్రంలో రుణమాఫీ లక్ష వరకు వెంటనే చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-కొణిజర్ల

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగంకు భారీ కోత విధించిందని, దీని వల్ల పరువులు ధరలు విపరీతంగా పెరిగి రైతులకు భారం రెట్టింపు అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంత రాంబాబు అన్నారు. బుధవారం చింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన మండల పరిధిలోని సీక్తిక్ నగర్ గ్రామంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, బొంత రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయల తగ్గించటం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ వెంటనే చేయాలని మండల కమిటీ డిమాండ్ చేశారు. ఇంట్ల స్థలాలు ఉన్న పేదలకు గృహ నిర్మాణంకు బదు లక్షల రూపాయలు అందించాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి చెరకుమల్లి కుటుంబరావు, జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, మండల కమిటీ సభ్యులు, కట్టా రాంబాబు, పుల్లూరి వెంకటేశ్వరరావు, కాటయ్య, హరిచంద్, చిన్న దానయ్య కుమారి, నరోజనీ, సాంబయ్య, గోపయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ లాటరీని రద్దుచేసి తిరిగి నిర్వహించాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ- కల్లూరు

కాంతంపేట సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తీసిన లాటరీలో అవకతవకలు జరిగి అనర్హులకు ఇల్లు కేటాయించారని ఆరోపిస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఆరుగురికి ఇల్లు కేటాయించడం జరిగిందని, కల్లూరులో నివాసం ఉండని వారికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించబడ్డాయని, ఈ విధంగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. తీసిన లాటరీని రద్దుచేసి అర్హులను గుర్తించి అంతవరకే లాటరీ తీయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో సీపెచ్ సూర్యనారాయణకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె హెూమర్ బి, కుర్ర ఉమామహేశ్వరి, ఎస్ కె.జమీల, ఎస్.కె.కరిమున్, నాగమణి, రజియా సుల్తా, వెంకట నాగలక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన రేజర్ల 'గుట్టసత్తెమ్మతల్లి' తిరునాళ్లు

నవతెలంగాణ- సత్తుపల్లి

సత్తుపల్లి మండలం రేజర్లలో వేంచేసిన గుట్ట సత్తెమ్మతల్లి అమ్మవారి తిరునాళ్లను ప్రతియేటా మూడు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో గత 26 యేండ్లుగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 50 యేండ్లకు పైగా రేజర్ల గుట్టనుంచి ఈ ప్రాంతంలోని రోడ్లు, ఇతర వనులకు మట్టి, కంకరను తరలించుకునే క్రమంలో అమ్మవారి ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతో గుట్ట కింద భాగంలో రోడ్డు వక్కగా రాతితో గుట్టసత్తెమ్మతల్లి అమ్మవారిని ప్రతిష్ఠించి చిన్నపాటి వందిరి వేసి పూజలు జరుపుకుంటూ వస్తున్నారు. రేజర్ల గ్రామస్తులు అమ్మవారికి గుడి కట్టించాలని సంకల్పించుకొని గుడి నిర్మాణాని పూర్తిచేసి నవంబరు 17, 1996వ సంవత్సరంలో గుడిని ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో తిరునాల మహోత్సవాలను మూడు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఈనెల 13నుంచి ప్రారంభమైన అమ్మవారి తిరునాళ్ల బుధవారం అర్ధరాత్రితో ముగిశాయి.

సత్తెమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న సంద్ర...

రేజర్లలో గత మూడు రోజులుగా జరుగుతున్న గుట్టసత్తెమ్మతల్లి తిరునాలను ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య బుధవారం సందర్శించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మెన్ శీలంపల్లి హరికృష్ణారెడ్డి, వీఆర్ఓస్ నాయకులు దొడ్డా శంకరరావు, ఎస్సై రవి, అంకమరాజు, వీమిరెడ్డి గోపిరెడ్డి, చింతల సురేందర్‌రెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి (ఎర్రబాబు), గొర్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పోపూరి క్రషర్

పనులు నిలుపుదల చేయాలని తహశీల్దార్ ఆదేశం

నవతెలంగాణ- పెనుబల్లి

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న దేవతల గుట్టలోని పోపూరి క్రషర్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని బుధవారం తహశీల్దార్ రమాదేవి ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ ఆర్ఐ శ్రీనివాస్ పోపూరి క్రషర్ స్థలానికి చేరుకుని క్రషర్ పనులు నిలుపుదల చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సరియైన పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ నడుపుతున్నారని వెంటనే నిలుపుదల చేయాలని లేనిపక్షంలో చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగేళ్లుగా పోపూరి అంకిరెడు లంక సాగర్ వద్ద ఉన్న క్రషర్ దేవతల గుట్ట కింద భాగంలోని ప్రభుత్వ భూమిలో కబ్జా చేసి నాలా కన్వర్షన్ చేయకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దర్జాగా నడుపుతున్నాడు. కాగా సైతం పశ్చిమగోదావరి చింతలపూడి కి చెందిన వ్యక్తి పేరు తప్పుడు నివాస ధ్రువపత్రం సృష్టించి మైనింగ్ అధికారుల అండతో తాత్కాలిక లైసెన్స్‌తో క్వారీ పనులను నిర్భహిస్తున్నాడని రెవెన్యూ పరిశీలనలో వెల్లడైనట్లు సమాచారం. క్వారీ ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండిపడటంతో క్వారీ నిర్వహణపై తాసిల్దార్ సుందింది క్రషర్ మానిచేతకు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహణ జరిగితే సహించేది లేదని నిర్వాహకులను తహసిల్దార్ హెచ్చరించారు.

కాంట్రాక్ట్ కార్మికులతో ఒప్పందం జరగాలి

4వ రోజు డోలమైట్ రైల్వే కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-కారేపల్లి

విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ పరిశ్రమ మాధారం డోలమైట్ మైన్స్‌లో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులతో యాజమాన్యం 26 రోజుల పని కల్పన, ఇతర సమస్యలపై ఒప్పంద చేసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళన బుధవారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాధారం సివిల్ ఇంజనీర్ కు సివిలీయూ, ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మైన్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేస్తూ బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘంలో పని చేస్తూ కార్మిక సమస్యలపై పోరాడుతూ ఆ పార్టీ నాయకత్వ దృష్టిని ఆకర్షించాడు. మంగళవారం పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన ధార్ల శేఖర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం వైరాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన వర్గంలో చేరటంతో మద్దెల రవిని పట్టణ అధ్యక్షుడిగా నియమించారు.

హామీల అమలులో బీఆర్ఎస్, బీజేపీలు విఫలం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని సుబ్లేడు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి పొరుగు ఇంచార్జ్ రాయల్ నాగేశ్వరరావు గడప గడపకు వెళ్లి బీజెపి, బీఆర్ఎస్‌ల వైఫల్యాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు మందడి ఇజ్జాయల్, ఉన్నం రాజశేఖర్, భాజ్ఞా సత్యనారాయణ, పొట్ట కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, మనవనం జైపాల్ రెడ్డి, పిదుగు రాజేష్, సుబ్లేడు మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తీర్థాల జాతర ఏర్పాట్లు పరిశీలించిన డీపీవో

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్

మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని తీర్థాల నగంమేశ్వర ఆలయంలో నిర్వహించనున్న జాతర ఏర్పాట్లను డీపీవో అప్పారావు బుధవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, భక్తులకు అవసరమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం హైస్కూల్లో మోటివేషన్ తరగతులు

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో ముత్తారం హైస్కూల్ నందు పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం బాలాజీ ఎస్టేట్స్, కన్సక్షన్స్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులను బుధవారం నిర్వహించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్, మోటివేషనల్ స్పీకర్ ఆకుల వెంకటేశ్వర్లు విద్యార్థులకు అవసరమైన స్టడీ స్కిల్స్, మెమొరీ టెక్నిక్స్, గోల్ సెట్టింగ్స్, మేనేజ్మెంట్ తదితర అంశాలపై బోధించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేందర్, బాలాజీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లవాయి రవి, బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ డైరెక్టర్స్ చిలకల రామకృష్ణ, ఉపేందర్ పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధదారుల ఎంపిక

నవతెలంగాణ- కల్లూరు

పట్టణంలోని నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ గృహాలను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. స్థానిక మేజర్ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ లక్కినేని నీరజ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. పట్టణం పట్టణంలోని నిరుపేదల కోసం ఖాన్ ఖాన్ పేట సమీపంలో నిర్మించిన 96 డబల్ బెడ్‌రూమ్ గహాలకు పట్టణంలోని 1230 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు, ఇంటింటికి తిరిగి సర్వే చేస్తే అర్హులుగా 230 మందిని ఎంపిక చేశారు. 96 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో. తెహ సమితి మంచల కన్వినర్ లక్కినేని. రమ, తహసీ కృష్ణారావు, ఎంపిటిసి మాదిరాజు. లక్ష్మణరావు, జడ్పీ కో ఆప్ సభ్యులు ఎండి.జాన్‌పాషా, ఆర్ఐ అనుర్ పాషా వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి

నవతెలంగాణ-తల్లాడ

విద్యార్థులు లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని కర్రవల్లి సర్పంచ్ ఎలారి లక్ష్మి ఆకాంక్షించారు. మండలంలోని కర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శీలం శ్రీనివారెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు వెంకటయ్య, శివాజీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

నిధులు మంజూరు పట్ల ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

సమావేశంలో ఎంపీపీ ఎక్కినేని అలేఖ్య వినీల్

నవతెలంగాణ- పెనుబల్లి



పెనుబల్లి మండలాన్ని అభివృద్ధిపదం వైపు నడిపించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్యకు ఎంపీపీ అలేఖ్య వినీల్ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ ఛాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలానికి 47.30 లక్షల రూపాయలను కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, వైస్ ఎంపీపీ నరుకుల కస్తూరి, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కనగాల సురేష్ బాబు, తెళ్లూరి నాగేశ్వరరావు, మందడపు ఆళోక్ కుమార్, పాల్గొన్నారు.

సమావేశానికి హాజరు కాకపోవడం బాధ్యతారాహిత్యం : ఎంపీపీ

నవతెలంగాణ- పెనుబల్లి

మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, శాఖ అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం బాధ్యతారాహిత్యమేనని పెనుబల్లి ఎంపీపీ అలేఖ్య వినీల్ అభిప్రాయపడ్డారు. బుధవారం పెనుబల్లి మండల పరిషత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 15 మంది ఎంపీటీసీలు, 33 సర్పంచులు ఉండగా కొంతమందే హాజరుకావడం బాధాకరమన్నారు. జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు మాట్లాడుతూ సమావేశ ప్రాధాన్యతను ప్రజా ప్రతినిధులు, అధికారులు గుర్తించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా శాఖలకు సంబంధించిన జరిగిన అభివృద్ధి పనులను సమావేశంలో సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్, ఈఓఆర్డీ వాల్మీకి కిషోర్, వైస్ ఎంపీపీ నరుకుల కస్తూరి, సర్పంచులు కనగాల జయలక్ష్మి, మందడపు ఆళోక్ కుమార్, కనగాల సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా మద్దెల రవి నియామకం

నవతెలంగాణ-వైరా

వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా మద్దెల రవిని నియమించారు. బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జరిగిన ఒక కార్యక్రమంలో రవికి ఎమ్మెల్యే రాములు నాయక్ నియామక పత్రాన్ని అందజేసారు. మద్దెల రవి గత కొన్నేళ్లుగా మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేస్తూ బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘంలో పని చేస్తూ కార్మిక సమస్యలపై పోరాడుతూ ఆ పార్టీ నాయకత్వ దృష్టిని ఆకర్షించాడు. మంగళవారం పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన ధార్ల శేఖర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం వైరాలో పొంగులేట

www.praja.khammam@gmail.com
అనుబంధం – జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 16 ఫిబ్రవరి 2023
7

తాగునీటి సమస్య ఉంటే తెలియజేయండి

- సర్పంచ్ మహేష్

నవతెలంగాణ-పినపాక

పంచాయతీలో తాగునీటి సమస్య ఉంటే తెలియజేయాలని సర్పంచ్ కోరారు. బుధవారం పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిరావుపేట గ్రామం లోని 8వ వార్డులో ట్యాంకు దగ్గర మెయిన్ గేట్ వాల్ ఇంటర్నల్ పైపు లీకేజ్ అవడంతో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ఉండడంతో స్థానిక సర్పంచ్ మహేష్ వెంటనే స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో మరమ్మత్తు పనులను చేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని సర్పంచ్ మహేష్ తెలియజేశారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

నీలాద్రికి స్పెషల్ బస్సులు

నవతెలంగాణ-చండ్రుగొండ

మహాశివరాత్రి పురస్కరించుకొని కొత్తగూడెం డిపో నుండి కొత్తగూడెం, చందుగొండ మండలాల నుండి నీలాద్రికి, అన్నపురెడ్డిపల్లికి స్పెషల్ బస్సులు నడపబడునని డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా మహాసభకు బయలుదేరిన ఆర్ఎంపీలు

నవతెలంగాణ-పినపాక

ఖమ్మంలో జరుగుతున్నటువంటి గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 22వ మహాసభకు మండల ఆర్.ఎం.పి కమిటీ సభ్యులు బుధవారం బయలుదేరారు. ఆర్ఎంపీ సంఘం మండల అధ్యక్షులు రవి శేఖర్ వర్మ ఆధ్వర్యంలో మండలంలో 50 మందికి పైగా మహాసభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం జిల్లా నాయకులు ఎగ్గిడి శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాలలో ఆర్ఎంపీల సేవలు మరువలేనివని తెలియజేశారు.

ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి

200 మందికి అన్నదాన కార్యక్రమం

బంజారా కమ్యూనిటీ భవన్ కు చందు నాయక్

రూ.5,16,000 విరాళం

నవతెలంగాణ పాల్వంచ

ప్రవంచ బంజారా 5వ ధర్మ గురువు సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను పాల్వంచలోని బొల్లోరు గూడెం బంజారా కమ్యూనిటీ భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో గనియా నాయక్, కేటీపీఎస్ ఏడవ దశ పీఓ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, కేటీపీఎస్ 5 వారి దశల చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్ రావు, డీఈ మంగీలాల్, డీఈ రాందాస్, ప్రముఖ వ్యాపారవేత్త హరి చందు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బానోత్ బాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా చందు నాయక్, ప్రధాన కార్యదర్శి కుర్ర రాములు, జాయింట్ సెక్రెటరీ భూక్యా హిరత్ గాంధీ, వాసు నాయక్, పాల్గొన్నారు.

బంజారా భవన్ కు చందునాయక్ 5,16,000 విరాళం

పాల్వంచ పట్టణంలోని బొల్లోరు గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న బంజారా కమ్యూనిటీ భవన్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ బాలు నాయక్ 5,16,000 విరాళం అందించి తుది దశ నిర్మాణ పనులు పూర్తి చేయించినారు,

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ

నవతెలంగాణ- సత్తుపల్లి

సత్తుపల్లి (కల్లూరు) ఏసీపీగా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన బొజ్జ రామానుజం బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామానుజం ఎమ్మెల్యే సండ్రకు పుష్పగుచ్ఛం అందించారు. ఏసీపీ రామానుజంకు ఎమ్మెల్యే సండ్ర అభినందనలు తెలిపారు.

ఘనంగా ఉడతనేని వెంకట్రావు వర్ధంతి

నవతెలంగాణ-దమ్మపేట

దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలో సిపిఎం నాయకులు అమరజీవి కామ్రేడ్ ఉడతనేని వెంకట్రావు 31వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఉడతనేని స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస్ రావు ఎగురవేశారు. ఉడతనేని వెంకట్రావు చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉడతనేని వెంకట్రావు ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల పేదల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని అన్నారు. తన ప్రాణం ఉన్నంతకాలం ఎర్రజెండా పట్టుకొని దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా పెత్తందారులకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం నికరంగా పోరాటం చేశారని మహనుభావుడని ఆదర్శ జీవి అని ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో ముష్టిబండ పార్టీ గ్రామ కార్యదర్శి కొలిగిపోగు శ్రీనివాసరావు, కే జగపతి, కే రాంపతి, జగన్నాధరావు శ్రీనివాసరావు, కోకలకుంట చిట్టారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వ సభ్య సమావేశం

చండ్రుగొండ : గురువారం మండల పరిషత్ సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధ్యక్షురాలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన జరిగేసమావేశానికి సభ్యులందరూ ఉదయం 10.30 గంటలకు సమావేశానికి హాజరు కావాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమతమ శైవామీక అభివృద్ధి నివేదికలు పది కాపీలు కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

అంజనాపురంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

బూర్గంపాడు : బంజారాలు తమ సాంస్కృతి సాంప్రదాయాలను అందించాలని వాటిని మర్చిపోకుండా ముందు తరాలకు కానుకగా ఇవ్వాలని అంజనాపురం గ్రామ సర్పంచ్ భూక్య భారతి అన్నారు. అంజనాపురంలోని అంజనేయ స్వామి ఆలయం వద్ద సేవాలాల్ మహారాజ్ 283వ జయంతిని బుధవారం లంబాడీ జాతి ముద్దుబిడ్డలు యువకులు ఉద్యోగస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతారాములు నాయక్, భూక్య నరసింహ నాయక్, బానోత్ హుస్సేన్ నాయక్ భూక్య సేవాలాల్ నాయక్ పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం

జౌట్ సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మె సంఘీభావం

నవతెలంగాణ-ఇల్లందు

గత 43 రోజులుగా ఇల్లందు ఐటీడీఏ, ఏటీడీఓ ఆఫీసు ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ ఫీఎంహెచ్ హాస్టల్ జౌట్ సోర్సింగ్ కార్మికుల శిబిరాన్ని ఆహాజ్, డీపైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు అబ్బుల్ నబీ, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా నేత తాళ్లూరి కృష్ణ ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్నంగా రాచర్లను వేడుకుంటూ, న్యాయంగా రావాల్సిన పెండింగ్ బిల్స్ కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం దుర్మార్గం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను ఆర్భాటంగా జనరంజక బడ్జెట్ అని బీరాలు పోతున్నది, కానీ వీరికి న్యాయంగా రావాల్సిన జీతం కోసం సమ్మె చేయాల్సిన దుర్భర పరిస్థితి రావడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తామని, పోరాటంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తానం వద్ద కుంజ జయ, తానం సర్పంచ్, తానం భద్రమ్మ వర్సా సుధ, తాటి భారతి, ముక్కపటి శైలజ, బీజ్జ దీవ, పాయం విజయ భారతి,తోలేం సుజాత, గుంపెన నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి పనుల ఆలస్యంపై ఆగ్రహం

మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములను పరిరక్షించండి

రానున్న 15 రోజుల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలి

కలెక్టర్ అనుదీప్

పట్టణ ప్రగతి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-పాల్వంచ

మున్సిపాలిటీలలో ప్రజలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ అధికారులకు ఆదేశించారు బుధవారం కలెక్టరేట్లో మినీ సమావేశపు హాల్లో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనులు ఎందుకు జరగడం లేదని, భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్ను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లతో ఏ సమస్య ఉంది ఎందుకు పనులు జరగడం లేదు ఆసక్తి ఎందుకు తగ్గింది, ఎందుకు చలనం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు వారాల నుండి పనులు జరగడం లేదని కారణాలు చెప్పొద్దని పనులు జరగాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. వైకుంఠధామాలకు రహదారి, విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు ఉండాలని చెప్పారు. వైకుంఠధామాలు నిర్వాణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మార్చి 5వ తేదీ నాటికి ఇల్లందు మున్సిపాలిటీలో ఎఫ్ఎస్టిపి (ఫీజ్ కాల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లో గ్రీనరీ మియావకీ ఏర్పాటు కావాలని చెప్పారు. ఎఫ్ఎస్టిపి పనులు ప్రారంభించాలని చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందులలో బస్తీ దవాఖానల్లో పనులు పూర్తిచేసి ఈ నెలాఖరి వరకు ప్రారంభించాలని చెప్పారు. సీఎంఓ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. కొత్తగూడెంలో 15, ఇల్లందులో 10, మణుగూరులో 10, పాల్వంచలో ఐదు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉందని రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని గుర్తించినవి కూడా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ఫుట్బాల్, బాస్కెట్బాల్ కోర్టును, టోర్నులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో నర్సరీలో మొక్కలు పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు పరిరక్షణకు చరన్ ఫెన్సింగ్ చేయాలని భూములు పరిరక్షణపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని చెప్పారు. రహదారుల వెంబటి నీళ్ళు నిలువకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై మున్సిపల్ అధికారులు వేగం పెంచాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కైర్ పర్సన్ సీతాలక్ష్మి, పాల్వంచ ప్రత్యేక అధికారి డాక్టర్ పురందర్, పాల్వంచ, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుష్ వలి, వబ్లిక్ హెల్త్ డి.శ్రీనివాస్, కొత్తగూడెం తాసీల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు పూలా ఉపాధ్యాయులదే..

పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ

విద్యార్థులకు ముద భవిష్యత్తును ఇవ్వాలంటే ఆ బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు, యుడైస్ ప్లస్, ఆధార్ నమోదు, మన ఊరు మన బడి కార్యక్రమాలపై సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, తొలిమెట్టు మండల నోడల్ అధికారులు, ఆన్ని ప్రభుత్వ లోకల్ బాడీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పరీక్షలో పాయింట్ అయితే అది టీచర్ పాయింట్కూ గానే పరిగణించాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. జిలాల్లో 334 పాఠశాలలకు చెందిన 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు మొత్తం 12490 మంది పరీక్షకు హాజరవుట్టున్నట్లు చెప్పారు. పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగునున్నాయని చెప్పారు. అల్పాహారం అందించుటకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 80.8 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. 10వ తరగతి పరీక్షల్లో భద్రాద్రి జిల్లా టాప్ లో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మన ఊరు మనబడి పాఠశాలల పనులపై ఈ నెల 28, మార్చి 15, 25 వరకు జరగాల్సిన పనులపై కార్యవరణ నివేదిక ఇవ్వాలని ఆయన ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, మన ఊరు మన బడి పర్యవేక్షణ ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

సాయంత్రం అల్పాహారం అందజేత

మండలంలో 180 మంది విద్యార్థులకు లబ్ధి

మొత్తం రూ.91760లు వ్యయం

నవతెలంగాణ-అశ్వాపురం

పదో తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి ఉదయం, సాయంత్రం పూట ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులుంటాయి. కరోనా తర్వాత వందశాతం హాజరుతో పాఠశాలలో పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నుంచి పదో తరగతిలో ఆరు సబ్జెక్టులకు ఆరు పేపర్లతోనే పరీక్షలను నిర్వహిస్తారు. ఉత్తీర్ణత శాతం పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంత వరకూ ప్రత్యేక తరగతులను నిర్వహించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలను నిర్వహిస్తున్న విషయం విధితమే. అయితే బుధవారం నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు 34 పని దినాలపాటు ఆయా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం (స్నాక్స్) అందించనున్నారు. ఈ క్రమంలో అల్పాహారం కోసం ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 ఖర్చు చేస్తున్నట్లు వివరించింది. తద్వారా మండల వ్యాప్తంగా 6 పాఠశాలల్లో 180 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. వారికి స్నాక్స్ కోసం రోజుకు రూ.2700 లు ఖర్చు అవుతుందని, 34 రోజులకు వారికి రూ.91,760 ఖర్చు చేస్తున్నామని ఎంఈఒ క్రిష్ణయ్య బుధవారం తెలిపారు. ఈ నిధులను ఆయా పాఠశాలల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. అప్పటికప్పుడు వండి వేడిగా ఉండే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో జిల్లాలో ఒక్కో వంటకాన్ని సాయంత్రం అందించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉన్నతాధికారులు దీశలేఖలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఆరటిపండు తోపాటు ఏదైనా వేడిగా ఉండే వంటకం అందించాలని నిర్ణయించారు. ఉడికించిన శనగలు, అటుకులు, చుడువ, వేయించిన వేరుశెనగ, బెల్లం, ఉడికించిన గుడ్డు, రెండు సమోసాలు, బిస్కెట్ ప్యాకెట్, పకోడీ, ఉడికించిన పల్లీలు ఇచ్చే అవకాశమున్నది. సోమవారం నుంచి శనివారం వరకు ఒక్కో రోజు ఒక్కో వంటకాన్ని విద్యార్థులకు అందించాలని భావిస్తున్నారు.

పాఠశాలు	విద్యార్థులు	వ్యయం
అశ్వాపురంపేట	87	44370
మామిళ్ళగూడెం	39	19890
అశ్వాపురంపేట(జి)	16	8160
నారాయణపురం	16	8160
గుమ్ముడవల్లి	12	6120
అమృతాపురం	10	5100
మొత్తం(6)	180	91890

పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి

వ్యవసాయ శాఖ ఏడిఏ అశ్వల్ బేగం

నవతెలంగాణ-చండ్రుగొండ

పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ అశ్వల్ బేగం అన్నారు. బుధవారం మండలంలోని మద్దుకూరు గ్రామంలో ఉద్యమన ఉద్యానవన, పట్టు పరిశ్రమ, గోదైజ్ అగ్రిటెక్ ఆధ్వర్యంలో జరిగిన పామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పామాయిల్ సాగు కోసం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని రైతులు సాగుపై దృష్టి సారించాలని, పామాయిల్ కు మార్కెట్ ఎప్పుడూ ఉంటుందన్నారు. పామాయిల్ తో పాటు అంతర్ పంటగా టమాట, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. రైతులందరూ పెస్టిసైడ్స్ వాడకుండా గోవు ఆధారిత సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వినయ్, అన్నపు రెడ్డిపల్లి మండల వ్యవసాయ అధికారి అనూష, హార్టికల్చర్ అధికారి కిరణ్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు లింగయ్య పంచాయతీ సర్పంచ్ మినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి మహిళా చెస్ ఛాంపియన్షిప్ టోర్నీ

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర క్రీడ ప్రాధికారక సంస్థ ఆదేశానుసారం ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు జిల్లా రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు 16న సింగరేణి హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి టి. సీతారాం విలేకరులకు తెలిపారు. ఆసక్తి కల మహిళా చెస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విన్నర్, రన్నర్ ను ఎల్బీ స్టేడియం హైదరాబాదులో 17న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలో పాల్గొన్న దల్గినవారు నేరుగా సింగరేణి హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ కొత్తగూడెం రావాలని చెప్పారు.

ఉత్కంఠ భరితంగా జర్నలిస్ట్ క్రికెట్ సెమీ ఫైనల్స్

- ఫైనల్ కు చేరిన పినపాక ప్రెస్ క్లబ్ టీం

నవ తెలంగాణ పినపాక

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. బుధవారం పినపాక మండలం గోపాలరావు పేట గ్రామంలో జరిగిన పినపాక జర్నలిస్ట్ టోర్నమెంట్ కమిలో పినపాక మండల టీఆర్ఎస్ పార్టీ టీంపై, పినపాక ప్రెస్ క్లబ్ విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. గురువారం ఫైనల్ మ్యాచ్ టీచర్స్ జట్టుకు పినపాక ప్రెస్ క్లబ్ మధ్య జరుగుతుందని ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భరత్, అధ్యక్షులు నాగేందర్ తెలియజేశారు. అనంతరం పినపాక మండల ఎంపీపీ గుమ్ముడి గాంధీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ స్నేహపూర్వకమైన వాతావరణంలో అధికారులకు, విలేకరులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంతోషకరమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలు బిల్ల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పాత్రికేయులు తమ సహకారం ఎల్లప్పుడుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బుధవారం జరిగిన సెమీఫైనల్ లో మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన ప్రెస్ క్లబ్ టీమ్ సభ్యులు కొవ సతీష్కు అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రికెట్ నిర్వాహకులు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్ముడి గాంధీ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, తోగుడెం ఎంపీటీసీ సత్యం, గోపాలరావుపేట ఉప సర్పంచ్ బుసి శ్రీను, పార్టీ సీనియర్ నాయకుడు బొల్లిశెట్టి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ కుటకు గణేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు కోటి, దిలీప్, సతీష్, బోడ లక్ష్మణరావు, సుధాకర్ రెడ్డి, రమేష్, రిజ్వి వెంకటేశ్వర్లు, కొంపల్లి సంతోష్, శ్రీ వినోదానంద కమిటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బుహన్నుది, సారయ్య, పాల్గొన్నారు.

నాగులమ్మ తల్లి భక్తి గీతాలు సీడీ ఆవిష్కరించిన ఎంపీపీ

నవ తెలంగాణ-పినపాక

మండలంలోని ఆమరారం పంచాయతీలో వెలిసిన శ్రీ నాగులమ్మ తల్లి మహా జాతర భక్తి గీతాలు సిడి ఆని పినపాక మండల ఎంపీపీ గుమ్ముడి గాంధీ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్ముడి గాంధీ మాట్లాడుతూ ప్రముఖ ప్రజాకళాకారుడు సిద్దెల హుస్సేన్ రచించి ఆలపించిన గీతాలు 65 సంవత్సరాల చరిత్రను పాట రూపంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆదివాసి సాంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసేలా పాటలను రచించి గాయకులతో పాడించి సంతోషకరమన్నారు. ఈ నెల 21న ప్రారంభం కానున్న సందర్భంగా ఆమరారం నాగులమ్మ జాతర పాటలను ముందుగానే పాటలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తి గీతాలు రచించి ఆలపించిన ప్రజాకళాకారుడు సిద్దెల హుస్సేన్, ఆమరారం ఎంపీటీసీ భాయం శేఖర్, సర్పంచం సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి నరసింహారావు, ఆదివాసి జేఏసీ అధ్యక్షులు తోలెం శ్రీనివాస్, పత్రిక రాములు, దేవర బాల కురుసం నాగార్జున, మహిళా గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నియంత్రిత సంస్థల ద్వారానే ప్రజలు రుణాలు తీసుకోవాలి

ప్రతి ఒక్కరూ పాడుపును పాటించాలి

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ అనుదీప్

రిజర్వ్ బ్యాంక్ గోదవత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-పాల్వంచ

ప్రజలు గుర్తింపు కలిగిన నియంత్రిత సంస్థల నుండి మాత్రమే రుణాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం ఐడిపోస్, కలెక్టర్ చాంబర్లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారిచే ప్రజాహితం కోసం జారీ చేయబడిన గోడ పత్రికలను ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని, ఏదైనా కొనుగోలు చేసే ముందు ప్రణాళిక అవసరమని చెప్పారు. అవసరం మేరకు మాత్రమే ఖర్చు చేయాలని, పొదుపు చేసే అలవాటు చేసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందుల బారిన పడకుండా ఉండగలమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత భాగాన్ని భవిష్యత్ అవసరాలకు కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం అధికమవుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆన్లైన్లో రుణాలు అందించే మొబైల్ యాప్లతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నమోచారం కోసం వినియోగించే నంబర్ను బ్యాంక్ అధికారిక వెబ్సైట్ నుండి పొందాలని, ఓటిపి, సివివి, పాస్వర్డ్, పిన్, బ్యాంక్ ఖాతా, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని చెప్పారు. గోప్యత పాటించాలని చెప్పారు. డిజిటల్ సేవలు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉన్నా కూడా వాటి వినియోగంలో మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీవో రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S. NO. 416/2022

Between :
భూత్ శాంత ....వాది
మరియు
నల్లపు వెంకటేశ్వర్లు ....ప్రతివాది

వాది: నల్లపు వెంకటేశ్వర్లు, తండ్రి : పిచ్చయ్య, వయస్సు : 55 సం.లు, వృత్తి : కేటీపీఎస్ ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 6-11-46, ఒద్దుగూడెం, పాల్వ

www.praja.khammam@gmail.com
అమరినం-జంపన్నవాగు
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 16 ఫిబ్రవరి 2023
8

బడ్జెట్‌లో రైతులకి పెద్దపేట వేయలేక పోయాయి

ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రైతులకి పెద్దపేట వేయలేక పోయిందని, కనీసం సొసైటీ రుణాలు మాఫీ చేసే పరిస్థితి కూడా లేదని, వారికి మొండి చేయి చూపించాయని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ ఆరోపించారు. ఈనెల 27న బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్‌లో జరిగే ఆఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పాల్వంచలోని నబరాజ్ సెంటర్, బస్టాండ్ సెంటర్లలో కరపత్ర ఆవిష్కరణ ప్రచారం చేశారు. అనంతరం పాల్వంచ నబ్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ నాయకులు కుంజా భద్రు అధ్యక్షతన జరిగిన ఈ ప్రచారంలో జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు,జిల్లా నాయకులు కుంజా కృష్ణ మాట్లాడారు. ఈ జనరల్ కౌన్సిల్లో వ్యవసాయ రంగంపై పన్నుని మార్పులను గిట్టుబాటు ధర పోడు భూముల పరిరక్షణ రైతు కూలీ ధరలపై చర్చిస్తామని కావున రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైయస్ రెడ్డి, కుంజా బుద్ర, వీరమల్లు మల్లయ్య, ముదిగొండ మల్లయ్య పొడుగు నరసింహారావు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకట్టేశ్వర్లు

నవ తెలంగాణ-బూర్గంపాడు

సాంపాక, సుందరయ్య నగర్ లోగల ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకట్టేశ్వర్లు అన్నారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కషాప్ ప్రజలిచ్చే సమస్యలు ఆడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. మంచి నీళ్ల సమస్య తీవ్రంగా ఉందని, రోడ్లు సరిగా లేవని, డ్రైనేజీ కాలువలు లేక వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పైపుల్లోని సుందరయ్య నగరంలో అందరికీ సంపూర్ణంగా వేయలేదని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. సిపిఎం ప్రజల తరపున నిత్యం పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నామని దానికి ప్రజలందరూ మద్దతు ఇచ్చి ఉద్యమాలకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాపినేని నరోజన, ఎన్.కె ఆబిద, కనకం వెంకట్టేశ్వర్లు, ఎస్.డి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసె వాసుల నిరాహార దీక్షలు

తహశీల్దార్ హామీతో విరమణ

నవతెలంగాణ-ఇల్లందు

రాజీవ్‌నగర్ తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసె వాసులు గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలను పోలీసుల సూచనలు, తహశీల్దార్ హామీతో బుధవారం విరమించారు. చర్చలకు స్థానిక తహశీల్దార్ కృష్ణవేణి, ఇల్లందు పోలీసులు సయోధ్యకు క్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ ఆయన సిబ్బందితో దీక్షల వద్దకు వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో భూ పోరాట నేతలు ఎమ్ఆర్‌పీతో చర్చలు జరిపారు. ఇళ్ల వేసుకున్న వారందరూ తమ ఆధార్ కార్డులు ఇవ్వాలని వాటిని పరిశీలించి ప్లే అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. తాగునీరు తదితర సమస్యలను ఎంపీపీఓ దృష్టికి తీసుకొనుటని సూచించారు. అనంతరం దీక్ష శిబిరంలో నాయకులు అబ్బుల్ నబీ మాట్లాడుతూ తహశీల్దార్ హామీతో దీక్షల విరమణ చేస్తున్నామని, హామీ నెరవేరకపోతే తిరిగి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరి కృష్ణ, మన్యం మోహన్, సుల్తాన, దారావత్ రాందాస్, వెంకురం, పాష, హుస్సేన్ వెంకన్న, సుధాకర్ కొసల్ల, జైరాన్, మలీశా నరిత, తదితరులు పాల్గొన్నారు.

సరైన నిర్ణయాలు తీసుకుంటేనే విజయం

ఎస్సై వినీత్

నవభారత్‌లో కోలాహలంగా ముగిసిన వార్షికోత్సవం

నవతెలంగాణ-పాల్వంచ

విద్యార్థి జీవితంలో సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే సఫలీకృతమైన విజయాలు సాధించడం సులభమని జిల్లా ఎస్సై వినీత్ అన్నారు. పట్టణం లోని నవభారత్ పబ్లిక్ స్కూల్ 43వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అట్టాంగా ప్రారంభమైన ఈ వార్షికోత్సవ వేడుకలు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వరంగల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ తొలి రోజు ప్రారంభించగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎంబి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. రెండవ రోజు నవకల మహేశ్వర్‌వాన్ని బుధవారం జరిగిన కార్యక్రమానికి ఎస్సై వినీత్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రతిఒక్క ఉద్యోగ బాధ్యతతో విరామం లేకుండా మాకు పాఠశాల చిన్నారుల ప్రతిభ పాటవాలు తనను ప్రేరణ కలిగించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ జనరల్ మేనేజర్ వైపి శ్రీనివాసరావు, వీఫ్ అడ్మినిస్ట్రేటర్ సిఎస్ఆర్ శ్యాంసుందర్, ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి పాఠశాల విద్యా సమన్వయకర్త ఎ శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఎస్ఐ సూరి

అభినందనలు తెలిపిన పలువురు పుర ప్రముఖులు

నవతెలంగాణ -చర్ల

ఇంతకాలం పినపాక మండలం ఏమాత్ర ఐయ్యారంలో విధులు నిర్వహించిన టిఐఆర్ సూరి బుధవారం చర్లలో విధుల్లో చేరారు. తనచరర్యంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు సంఘవిద్రోహక చర్యలకు పాల్పడకుండా జీవించాలని కొనసాగించాలని ఆయన కోరారు. తమ తమ సమస్యల కోసం నేరుగా



నన్ను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సీమలమర్రి మురళీకృష్ణ, కార్యదర్శి కారం నరేష్, టిడిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు, నక్కీ బోయిన శ్రీనివాస్ యాదవ్, పోలిస లంక రాజు, శ్రీనివాస్ రెడ్డి, దొడ్డి తాతారావు పంజా రాజు, సిపిఐ నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్డగర్ల తాతాజీ, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, యువత నూతన ఎస్సై కు శుభాభినందనలు తెలిపారు.

సింగరేణి ఉద్యోగంతో
ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

జీఎం రాంచందర్

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ డి.రాంచందర్ అన్నారు. బుధవారం మణుగూరు ఏరియాలో కారుణ్య నియామకం కింద మొత్తం నలుగురు డిపెండెంట్లతో పాటు ఒక మహిళా డిపెండెంట్ కు సింగరేణిలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ డి రాంచందర్ మాట్లాడుతూ సింగరేణి మంచి సంస్థలో ఉద్యోగం దొరకడం గొప్ప అదృష్టం అన్నారు. సింగరేణి ఉద్యోగం ప్రత్యక్షంగా సంస్థ అభివృద్ధికి, పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి కూడా దోహదపడుతారన్నారు. కావునా నిబద్ధతగల ఉద్యోగిగా పేరు పొంది, ఉద్యోగ విరమణతో వచ్చే లక్షల రూపాయలకంటే తమ బిడ్డల భవిష్యత్తు ముఖ్యం అని భావించి మీకు ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతగా నాకాలు లేకుండా రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.లలిత్ కుమార్, లక్ష్మీపతి గౌడ్, డిజిఎం పర్సనల్ సంగల రమేష్, శ్రీనివాస మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, సింగ శ్రీనివాస్, కాపా శివాజీ, రాకూర్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టే మేనేజ్‌మెంట్ ఫ్లాన్ వెలుగులో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సింగరేణి కోల్ మైన్స్ రెగ్యులేషన్స్ (సిఎంఆర్) 2017 సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ వెలుగులో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవి రమణ అన్నారు. బుధవారం పీకే ఓసి రక్షణ విభాగం ఆధ్వర్యంలో పీకే ఓసి 2 ఆవరణలో జరిగిన సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ కార్మికులకు రక్షణ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గనిలో పని ప్రారంభించడానికి ముందు ఏదైనా ప్రమాదం పొంచి ఉందా, వుంటే దాని ఎలా నివారించాలి అనేది సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అని అన్నారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడం, దుర అలవాట్లకు దూరంగా ఉండటం, ట్రాఫిక్ రూల్స్ పాటించటం, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌ను దూరంగా ఉంచటం, సీట్ బెల్ట్ ధరించడం, అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండటం, సరైన విశ్రాంతి, అనుక్షణం పనిలో అప్రమత్తత మొత్తంగా రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడటం ప్రమాద రహిత సింగరేణికై యాజమాన్యం చేపడుతున్న చర్యలలో భాగస్వాములు కావలం ఇదే స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అని అన్నారు. కార్మికులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసి ప్రాజెక్ట మేనేజర్ మలోత్ రాములు, రక్షణ అధికారి జి.శంకర్, సీనియర్ పిఓ, ఎండి మదార్ సాహెబ్, అధికారులు భూక్య భాగ్యా నాగేంద్ర, బి బాబ్జి, కృష్ణమూర్తి, సూపర్‌వైజర్లు కోలా వెంకటేశ్వర్లు, సుకుమార్, గుర్తింపు సంఘం నాయకులు ఐ.శంకర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

బహుజనుల ఐక్యతతోనే సమసమాజ స్థాపన

యెర్రా కామేష్ జిఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-పాల్వంచ

సమసమాజ స్థాపన కోసం జనాభాలో 85 శాతానికి పైన ఉన్న బహుజనులు అందరూ ఐక్యం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....బహుజనుల హక్కులను,స్వేచ్ఛను ఆగ్రవర్ణ పాలకులు కలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మబిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాలలోని పేదల అభ్యున్నతిని పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో బహుజనులంటేనే చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేస్తేనే సమసమాజాన్ని నిర్మించుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం చింతలచెరువు కమల, మహంకాళీ స్వాతి, కనుమ సుశీల, ఎస్.కె మీరాబి, లాలాపాం తదితరులు పార్టీలో చేరారు. వారికి కామేష్ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వనించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి రమణి, ఆసెంబ్లీ మహిళా కన్వినర్ కోలా మల్లిక, పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కుమారి, మర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

కార్మిక వర్గం కోసం, పేద ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు నూరింపుకుంటూ వారి ఆశయం సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, సాంతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవరి శేషగిరిరావు 75వ వర్ధంతి, మాజీ ఎంపి, సాయుధపోరాట యోధులు దొమ్మాటి దర్శవీక్షం 101వ జయంతిని బుధవారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత నేతల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొర కార్మికుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలకు క్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో వనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. శేషగిరిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య పాపయ్యు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సమాజానికి ఎంచేయాలనుకున్నాడో దాన్ని నెరవేర్చేందుకు విద్యార్థి దశ నుంచి సాంతంత్ర్యం అనంతరం వరకు జరిగిన విరోధిత తెలంగాణ పోరాటంలో ధర్మవీక్షం ప్రముఖపాత్ర పోషించాడని, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిస్వార్థంగా ప్రజాసేవ చేశాడని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికుల హక్కులకోసం నిర్విరామంగా కృషి చేశాడని కొనియాడారు. ఋు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు సరిగంచి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, పట్టికొండ మల్లికార్జున్‌రావు, పంగా వెంకట్, కె.రత్నకుమారి, వుట్ల భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, అక్కర తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి మేధస్సును పెంచుతుంది

వ్యవసాయ కళాశాల ఎ.డి మాధవి

నవతెలంగాణ - అశ్వారావుపేట

విద్యార్థులు చదువుతూ ఆటల్లో పాల్గొనాలని, క్రీడా స్ఫూర్తి మేధస్సును పెంచుతుందని కావున చదువు, ఆటలు రెండు కళ్ల గా భావించినప్పుడే ఆ విద్యార్థి అన్ని రంగాల్లో రాణించగలుగుతారని వ్యవసాయ కళాశాల ఏడీ డాక్టర్ ఎ.మాధవి అన్నారు. ఇటీవల హైదరాబాదు రాజేంద్రనగర్ లో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయం ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల క్రీడా పోటీ ల్లో అశ్వారావుపేట కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్,వ్యక్తిగత ఛాంపియన్ షిప్స్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ చాలామంది క్రీడల్లో రాణించకపోవడానికి కారణం భయం అన్నారు. ఒక్కసారి బరిలో దిగాక ఎదురుగా ఎవరున్నారు అనేది ఆలోచించకుండా క్రీడా స్ఫూర్తితో ఆడటమే విజయానికి సోపానం అని అన్నారు. అశ్వారావుపేట కళాశాల నుంచి వందమంది విద్యార్థులు పలు రకాల క్రీడల్లో పాల్గొనగా 110 బహుమతులు ఈ కళాశాలకు దక్కడం నిజంగా అభినందనీయం అని అన్నారు. ఇటీవల జరిగిన పీజీ పరీక్షల్లో సైతం అశ్వారావుపేట విద్యార్థులు అగ్రభాగాన ఉన్నారన్నారు. శాస్త్రవేత్తల నియామకాల్లోనూ అశ్వారావుపేట విద్యార్థులే ఉన్నారు. ఇది మనందరికీ, విశ్వవిద్యాలయానికి గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుకున్న ట్రోఫీలు, బహుమతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాస్త్రవేత్తలు గోపాలకృష్ణమూర్తి, మధుసూదనరెడ్డి, నీలిమ, నాగాంజలి, పీడీ రెహమాన్, సిద్ధప్ప, శిరీష పాల్గొన్నారు.

అనుబంధ పంటల సాగుతో లాభాలు

అధునాతన పద్ధతులతో వ్యవసాయం చేయాలి

రేడియో కిసాన్‌దివాస్ కార్యక్రమంలో వక్తలు

ఆకాశవాణి ఆధ్వర్యంలో ఘనంగా రెడియో కిసాన్‌దివాస్

నవతెలంగాణ-కొత్తగూడెం

రైతులు సాగు చేస్తున్న పంటలతో పాటుగా అనుబంధ వ్యవసాయ పంటల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని, వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాగు పద్ధతులతో వ్యవసాయం చేయాలని పలువురు వ్యవసాయ, ఉద్యనశాఖ అధికారులు రైతులకు సూచించారు. బుధవారం ఆకాశవాణి కొత్తగూడెం, రామవరంలోని రేడియో స్టేషన్‌లో రేడియో కిసాన్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రోగాం హెడ్ ఎస్.రమేష్ నుంకసారి అధ్యక్షతన జరిగిన

కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జనుగు మరియన్న, గరిమెళ్లపాడు ఉద్యాన వన అధికారి కె.కిరణ్ కుమార్, ఉద్యానవనశాఖ సూపరింటెండెంట్ ఎస్.విజయ్ కుమార్ అధికారులు హాజరై రైతులకు పలుసూచనలు, సలహాలు, పంటల అధిక గిగుబడికి తీసుకోవాల్సిన పద్ధతులు, అధునాతన వ్యవసాయంతో రైతుకు కలిగే లాభాలు తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకం గురించి కూలంకుషంగా వివరించారు. రెడియో కిసాన్ దివాస్ సందర్భంగా అభ్యుదయ రైతులను, ఉద్యన, వ్యవసాయ అధికారులను కొత్తగూడెం రెడియో స్టేషన్ అధికారులు ఘనంగా నన్మానించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, నాయుకులగూడెం రైతు మండే వీరభద్రం, సంపతనగర్ రైతు గంటి దుర్గబాబు, ఇల్లంద రైతు మోహన్‌రాజ్ నాయక్, ఆకాశవాణి రేడియో సిబ్బంది. జైరె శ్రీనివాసన్, కొలిపాక శంకరయ్య, బొల్లవరపు ప్రసాద్, సాంకేతిక సిబ్బంది పి.ప్రభాకరరావు, పి.సుదర్శనలు పాల్గొన్నారు.

ప్రతి ఆటలో యువత ముందుండాలి

-వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-చర్ల

యువత ప్రతి క్రీడలో ముందంజలో ఉండాలని సిఆర్ఎఫ్ 141 బెటాలియన్ ఆసిస్టెంట్ కమాండెంట్ సామత్ భగత్ అన్నారు. బుధవారం చర్ల మండల కేంద్రంలో ప్రముఖ ఇంజనీర్ కొర్సా వెంకట్టేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మక్క- సారమ్మ గ్రాండ్ వాలీబాల్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాస్తవానికి ఈ క్రీడల ప్రారంభ కార్యక్రమానికి చర్ల సీఐ బి.ఆశోక్ రావాల్సి ఉండగా విధి నిర్వహణలో అందుబాటులో లేకపోవడం వలన ముఖ్య అతిథిగా సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆసిస్టెంట్ కమాండెంట్ సామత్ భగత్, ఇన్సైకటర్ బుద్దిరామ్ సింగ్ టోర్నమెంట్ ప్రాంభోత్సం చేయడం జరిగింది. అనంతరం వాలీ బాల్ క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. యువత ఈ టోర్నమెంటు సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో నడవాలని చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకూడదని ఆయన సూచించారు. ఆదివిధంగా కొర్సా వెంకటేశ్వరుకి నిర్వహకులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కేవి ఉన్నత ఉ ద్యోగం చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అనేది చాలా మంచి ఆలోచన చేశారని కొనియాడారు. ఆటల వలన వలన నూతన పరిచయాలు ఏర్పడతాయని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. బుధవారం నుండి రెండ్ర, దమ్మపుగూడెం రెండు మండలాల స్థాయి వాలీ వాల్ గవర్నమెంట్ మూడు రోజులపాటు మండల కేంద్రంలోని ఏబీవీపీ బ్యాంక్ వెనుక నిర్వాహణ చేయడం జరుగుతుందని నిర్వహణ కమిటీ తెలిపింది. ఎంట్రీ ఫీజు 300 పెట్టింది క్రీడాకారులు తమ తమ జట్టను నమోదు చేసుకోవాలని వారు కోరారు బహుమతి దాత, కొర్స వెంకటేశ్వర్లు తొపాటు ఇంక కొంతమంది ఏబీవీపీ ఉపాధ్యాయులు కలరని తెలిపారు. సోయం కామరాజు. ఏడిఎ నాయకులు, సేవలు వీరాస్వామి, శ్యాములు రామారావు నిర్వాహకులు నూపా నాగేశ్వరావు, పాండ్రు హేమ సుందర్, సోంది మల్లు దొర ముడియం విజయ్ రామ్, సోయం శ్రీను, మట్ల లక్ష్మినర్సు, చర్ల పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

హైద్రాబాద్ ఎగ్జిబిషన్ లో
సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

జీఎం కో- ఆర్డినేషన్, సేవా సమితి ఉపాధ్యక్షులు ఎం.సురేశ్ అభినందనలు

ఎగ్జిబిషన్‌లో రూ.5 లక్షల విలువైన సేవా ఉత్పత్తుల విక్రయం

నవతెలంగాణ-కొత్తగూడెం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో జరిగిన 82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్‌కు ద్వితీయ బహుమతి లభించింది. 2500 స్టాళ్లను ఏర్పాటు చేయగా ఇందులో కార్పొరేట్ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాలకు ద్వితీయ బహుమతి లభించడం విశేషం. బుధవారం ఎగ్జిబిషన్ ముగింపు సేవత్వంలో అత్యత్తమ స్టాళ్లకు ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ అవార్డులను ప్రకటించింది. స్టాల్ జెకెసోషన్, వస్తు విక్రయ తీరు, ప్రచారం తదితర విషయాలను పరిగణనలోకి తీసుకొని సింగరేణి సేవా సమితి స్టాలను అవార్డుకు ఎంపిక చేసినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ అధికారులు ప్రదానం చేసిన ఈ బహుమతిని అడ్మినిస్ట్రేటివి మేనేజర్ ఎన్.భాస్కర్, సీనియర్ పీఆర్ఓ.శ్రీకాంత్ జీఎం కో-ఆర్డినేషన్, సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎం.సురేశ్‌కు సింగరేణి భవన్‌లో అందజేశారు. దాదాపు18 ఏళ్లగా సొంపల్లి ఎగ్జిబిషన్‌లో సింగరేణి సేవా సమితి మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు వీలు కల్పిస్తోందని తెలిపారు. 45 రోజుల పాటు జరిగిన సొంపల్లి ఎగ్జిబిషన్‌లో సింగరేణి లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు పాల్గొన్నారని, దాదాపు రూ.5 లక్షల విలువైన క్రాఫ్ బ్యాగులు, మగ్గంతో తయారు చేసిన వస్తులు, ఇతర వస్తువులను విక్రయించారని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
కుట్టుమిషన్ల పంపిణీ

నవతెలంగాణ-కొత్తగూడెం

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పేదలకు కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ముస్సపల్ పరిధిలోని కూలీ లైన్‌లో నివసిం ఉంటున్న వలువురు పేద మహిళలకు బుధవారం కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం పలుసేవా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వివిధ పాఠశాలల ఆవరణలో బోర్స్ వేశామని, తరగతి గదిలో బల్లలు, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ కొనేరు పూర్ణ చందర్ రావు, మోడెం మోహనరావు, కూర శ్రీధర్, మొరిశెట్టి మోహనరావు, మైనేని మోహనరావు, కొయ్యడ నగేష్, మస్తాన్ జవహర్ రెడి, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యారెట్ మెంతి కూర

కావలిసిన పదార్థాలు: నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు – రెండు కప్పులు, మెంతి ఆకులు – రెండు కప్పులు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి – ముక్కలు – టీస్పూను, వెల్లుల్లి తురుము – టీస్పూను, పసుపు – పావు టీస్పూను, ధనియాల పొడి – రెండు టీస్పూన్లు, ఉప్పు – తగినంత.

తయారు చేసే విధానం: కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, ఆ తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్ల పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

మినపప్పు కూర

కావలిసిన పదార్థాలు: పొట్టు మినపప్పు – కప్పు, పెరుగు – అరకప్పు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, కరివేపాకు – రెబ్బ, పచ్చిమిర్చి – పేస్టు – టీస్పూను, అల్లం పేస్టు – అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము చేర్చి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. రోటీలలో తింటే ఇది చాలా బాగుంటుంది.

విటమిన్ - ఎ

ఎముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగక్ష, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.

విటమిన్లు మెండుగా

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

అరెంజ్ పోహా

కావలిసిన పదార్థాలు: అటుకులు – కప్పు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – రెండు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, ఆవాలు – అరటీస్పూను, కరివేపాకు – రెబ్బ, పసుపు – పావు టీస్పూను, కారం – టీస్పూను, నూనె – టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ – ముప్పావు కప్పు, ఉప్పు – తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: అటుకులను రెండుసార్లు కడిగి నీళ్ల పోయేలా జారీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దింపిన తర్వాత ఐదు నిమిషాలాపాటు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండ్రుద్రాక్షలో అలంకరించాలి.

విటమిన్ - సి

ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

పుట్టగొడుగుల కూర

కావలిసిన పదార్థాలు: పుట్టగొడుగులు – పది, నూనె – మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క – ఒకటి, జీలకర్ర – అర టీస్పూను, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం – వెల్లుల్లి పేస్టు – టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు – రెండు, పసుపు – అర టీస్పూను, గరం మసాలా పొడి – అర టీస్పూను, ఉప్పు – తగినంత, నీళ్ల – సరిపడా, జీడిపప్పు పేస్టు – పావు కప్పు, కొత్తిమీర తురుము – రెండు టేబుల్‌స్పూన్లు, కసూరిమేథి – అరటీస్పూను.

మసాలా పొడికి: ధనియాలు – టీస్పూను, జీలకర్ర – అర టీస్పూను, మిరియాల పొడి – పావు టీస్పూను, ఎండుమిర్చి – నాలుగు.

తయారు చేసే విధానం: ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తగినత సేపు వేయించాలి. మూతపెట్టి పుట్టగొడుగు ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరిమేథి వేసి బాగా కలిపినే బాగుంటుంది.

విటమిన్ - బి

నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కిచెన్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, క్యాట్‌ఫిష్, అల్బిన్‌పప్పులు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది. **విటమిన్ - డి**

ఖమ్మం నవతెలంగాణ నవనీత
9
గురువారం 16 ఫిబ్రవరి 2023
www.navatelangana.com

పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట అలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కావడంలు మలబద్ధకం ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏ ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా చౌకగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం సమస్యను నివారించగలుగుతాయంటున్నారు.

మలబద్ధకం నుండి ఉపశమనం: మలబద్ధకంతో బాధపడేవారు అల్పాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను అధిగమించేందుకు కూడా ఇది మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. అల్పాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయంట. అవేంటంటే మర్చూడం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కుట్లు, వఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నముంతలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

సహజ మెరుపు కోసం

సరిగ్గా ఏడైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నప్పుడే అలసట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీవీ ఇదే వరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో..

- వేప పొడిలో తగినన్ని గులాబీ నీటిని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొటిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికో లోతైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి విహీనంగా తయారవ్వతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొబ్బరి లేదా బాదం నూనెను మునికితే, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయిశ్చరైజరిని రాస్తే సరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నచ్చిన పంచు లేదా టొమాటోగానీ, ఆలారసం కానీ పట్టించి ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే.

కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తా' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

ఆలయ విస్తరణకు సేకరించాల్సిన భూములు, సంబంధించిన అంశాలపై లోకేషన్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలకుపైగా సమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపురేఖలుమార్చాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. పక్షం రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాట్‌రోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా ఫునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడతారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, ప్రభుత్వ చీఫ్‌విప్ భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ సహా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

రిషి సునాక్ స్పందన అత్యంత పేలవం..

ఐటీ దాడులపై బ్రిటిష్ ప్రభుత్వం, ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించిన తీరును కూడా ఎస్.రామ్ తప్పబట్టారు. బ్రిటిష్ ప్రభుత్వం, రిషి సునాక్ స్పందన అత్యంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఈ విధంగా స్పందించడం చాలా కొత్తగా ఉందన్నారు. "ఆత్మగౌరవం కలిగిన ప్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఆశించిని స్పందన రాలేదు. మోడీ సర్కార్ చర్యపై ఆందోళన వ్యక్తం చేస్తుందని అంచనావేశాను. రిషి సునాక్ చాలా కురచగా కనపించారు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. ఈ పరిశీలన సోదాలు కాదు, సర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

పనలేని ఆరోపణలు..

"ఈ ప్రకటనలో పేర్కొన్న ఆరోపణలు ఏకపక్షం. సరైన ఆధారాల్లేనివే. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయటం తప్ప ఇందులో (ఐటీ ఆరోపణల్లో) సారాంశం లేదు. విచారణలో నిలబడేవి కాదు. గతంలోనూ ఐటీ చేసిన ఏ ఆరోపణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు సంబంధముంటా? అన్న ప్రశ్నపై మాట్లాడుతూ, "స్పష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభిప్రాయం అదే. ప్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది స్పష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిర్వహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ ప్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని ప్రధాని మోడీ చెప్పుకుంటున్నారు. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

● అధికారుల ప్రశ్నలకు సమగ్ర సమాధానమివ్వండి : సిబ్బందికి బీబీసీ సూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాల్లో బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. ప్రస్తుతానికి వీటిని ఐటీ సర్వేగా దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. వస్తు ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో సర్వే నిర్వహిస్తున్నా మని ఒక ప్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. ఈక్రమంలో బీబీసీ తన సిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు సిబ్బంది అంతా సహకరించాలని, వారు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని సూచించింది. తీవ్రభాషాల గురించి అడిగిన ప్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంవారు కార్యాలయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచి పనిచేయాలని చెప్పింది.

అలాగే ఈ సర్వే గురించి సామాజిక మాధ్యమాల్లో స్పందించవద్దని ఇప్పటికే సిబ్బందికి సంస్థ సూచన చేసింది. గోద్రా మారణకాండ వెనుక అప్పటి గుజరాత్ సీఎం నరేంద్రమోడీ ప్రమేయం ఉందంటూ ఇండియా : ద మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా ప్రసారం చేయరాదు..అంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేపట్టింది.

పట్టాలు తప్పిన గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో ప్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది ప్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం ఇదే ట్రాక్‌పై ప్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రమాదంతో తెగిన రైలు పట్టాలు

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు యంత్రాలను తీసుకొచ్చి పట్టాలకు హంటూహుటిన మరమత్తులు చేపడ్తారు. విద్యుత్, ఇంజనీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్ కమ్యుటల్, ఆర్పీఎస్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనులల్లో నిమగ్నమయ్యారు. పట్టాల మరమ్మత సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పూర్తిగా దర్యాప్తు చేసిన తర్వాతే వెల్లడిస్తామని జీఎం తెలిపారు. కీసర ఆర్పీఎఫ్, ఘటకేసర్ తహసీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీసీపీ జానకీ, ఘట్‌కేసర్ సీఐ ఆశోక్ రెడ్డి వనులను పర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పట్టాల పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి వరకు వనులు కొనసాగే అవకాశం ఉంది.

త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం ఆదానీ-మోడీల బంధాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, ఎస్‌బీఐ నుంచి ఆదానీ సంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీసుకుని.. కృత్రిమ లాభాలు చూపించే ప్రయత్నం చేశాయని, దేశ సంపదను దోపిడీ చేయడమూ దేశం కోసమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని భూని చేయడానికి ప్రయత్నించిన ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. ఇదే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అండదండలతో బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఒకపక్క మోడీ ప్రతిష్ట రోజు రోజుకీ దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరలించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇన్ని దౌర్జన్యాలు, ఆస్తులు ధ్వంసం చేసినా, హత్యలు, లైంగికదాడులు చేసినా అక్కడి ప్రజలు, కార్యకర్తలు ఎర్రజెండానే వదలలేదన్నారు. వారి నుంచి ఆ స్ఫూర్తిని మనమూ పొందాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహారావు మాట్లాడుతూ.. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 వేల సీపీఐ(ఎం) ఆఫీసులను ధ్వంసం చేసిందన్నారు. 600 మంది కార్యకర్తలను హత్య చేయించిందన్నారు. అంతేగాక ఆ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఐ(ఎం) నేత మాణిక్ సర్కార్‌పై దాడులకు పాల్పడటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. మహిళలపైనా ఎన్నడూ లేని విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత నిర్భంధంలోనూ అక్కడి ప్రజలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజాసమస్యలపై పనిచేస్తున్నారన్నారు.

నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ, మోడీ దౌర్జన్యాలు, అరాచకాలను అడ్డుకోవాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఇది మంచి పరిణామమేనని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపైనా తాము పోరాడుతున్నామని చెప్పారు.

నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ హిండెన్ బర్గ్ నివేదిక, ఆదానీ అక్రమాలతో అబాసుపాలవుతున్న తరుణంలో ప్రభుత్వం దాడుల అరాచకాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.వెంకటేష్, కె.ఎన్.రాజన్న, మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

విద్వేష వ్యాఖ్యలు చేశారు. టిప్పు సుల్తాన్ ఎంతోమంది హిందువుల్ని బలవంతంగా మత మార్పిడికి గురిచేశారని, కర్ణాటకలో హిందూత్వ గ్రూపులు మెజార్టీ ప్రజల్ని ప్రభావితం చేస్తున్నాయి. టిప్పు సుల్తాన్ జయంతి అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. జయంతి ఉత్సవాలు నిరర్థకంచేస్తూ అధికార బీజేపీ వ్యతిరేకిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ టిప్పు సుల్తాన్‌ను తొలితరం స్వతంత్ర పోరాటయోధుడిగా పేర్కొంటోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాల్ని నిర్వహించింది. టిప్పు సుల్తాన్ అంశానికి బీజేపీ మతరంగు పులుముతోంది. మెజార్టీ హిందువుల్ని భావోద్వేగానికి గురిచేస్తోంది. కాలీ గళంలోనూ బిద్వేష ప్రసంగాలు చేశారు. మతపరంగా హిందువుల్ని రెచ్చగొడుతూ ప్రసంగించటం ఆయనకు పరిపాటిగా మారింది. తరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిప్పు వర్సెస్ సావార్కర్‌గా పేర్కొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరణకు అవకాశముందన్నారు. మర్చి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

అధికారి పేరు	హోదా	అంశం
జి.వెంకటేశ్వర్లు	ఎస్‌డీసీ	బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు
పి.సరోజ	ఏసీ(ఆడిట్స్)	ఎన్నికల సామగ్రి
సంధ్య	జేసీ(కాపిటేషన్)	మానవ వనరులు, సిబ్బంది నియామకం
పద్మజా	సీఎంహెచ్	హెల్త్ కేర్ కార్యక్రమాలు
కె.సత్యనారాయణ	డీటీఈఅ(ఐటీ)	ఐటీ కార్యక్రమాలు
శ్రీకాంత్	ఏసీ(యూసీడీ)	శిక్షణ కార్యక్రమాలు
సౌజన్య	పీడీ,యూసీడీ	శిక్షణ కార్యక్రమాలు
ఎస్.ప్రకాష్‌రెడ్డి	డైరెక్టర్, ఈవీడీఎం	మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రాన్స్‌పోర్ట్
ఎండీ జయాఫుద్దీన్	ఈఎన్‌ఎస్	డీఆర్ఓ, పోలింగ్ కేంద్రాలు
మురుకు లలి	సీపీఆర్ఓ	మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్
బాషా	ఎస్టేట్ ఆఫీసర్	24/7 కాల్ సెంటర్
మహేష్ కులకర్ణి	సీపీఓ	రిపోర్టులు, రిటర్నులు
విజయభాస్కర్‌రెడ్డి	ఎలీడబ్ల్యూఎస్	పోస్టల్ బ్యాలెట్

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పిఎస్ నరసింహులు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు పేర్కొన్నగా.. ఇదే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మాసన రుక్షికి న్యాయవాది తీసుకెళ్లారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొన్న న్యాయస్థానం ఈ పిల్‌పైనా ఇదే రోజున విచారణ జరుపుతామని తెలిపింది.

ఈ కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులు

● వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ కుబేర్‌లో బిల్లులు పేరుకుపోయాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) విమర్శించింది. వాటిని వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సప్లిమెంటరీ బిల్లులు, పీఆర్సీ బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ ట్రెజరీలో ఆమోదం పొంది నెలలు గ

ఓటువేస్తామా?

బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు

వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు

పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం

నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం

నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చొకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుందటంపై సీపీఐ(ఎం) అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఏకారాం ఏచూరి లేఖ రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను

త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం
ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ

ఆయన ఆత చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా అందోళనకర అంశమని ఏచూరి పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన ఇసి సమావేశంలో కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకొనే వీలుందని తాము అందోళన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ సమావేశంలో ఈసి హామీ ఇచ్చిందని ఏచూరి గుర్తు చేశారు. ఆ హామీకి భిన్నంగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకుంటున్న వ్యవహారాలపై మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జరుగుతున్న జోక్యాలను తక్షణమే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరిశీలకుల ద్వారా నివేదికలు తెప్పించుకొని కేంద్ర హోంమంత్రితో సమావేశమైన ఎన్నికల అధికారులపైనా, బీజేపీ వాళ్లపైనా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామని ఆయన తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మద్యం.. నగదు ప్రవాహం

ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విచ్చల విడిగా ప్రయోగిస్తున్నది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోమతి జిల్లాల్లో లక్షల రూపాయాల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్యకర్త మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్లు ఎన్నికల అధికారి చెప్పారు.

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాళ్ల వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాల దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. బదేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ బదేంద్ర పాలనలో లోక్‌సభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూడని పరిస్థితులను మించిన దృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. బదేంద్ర పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపులు, హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనివినీ అందోళన ఇప్పుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నదన్నారు. గతేడాది డిసెంబర్ 31న 'జీరో హింసకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టె పిలుపునిచ్చే స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మాత్రం భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. 'ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా ఐక్యత కోరుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్ల చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ బదేంద్ర కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు.

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సాధించిందని దూరదర్శన్ న్యూస్ రాసుకొచ్చింది. 6,646 సీట్లలో 5,652 సీట్లు ఏకగ్రీవం అయ్యాయని చెప్పొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమనేది ఎన్నికలు సక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో బెదిరింపులు, దమ్ము పంపకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ ఆసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురు కావనడానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర బ్రెజిల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏఏడీసీ) పదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరుపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు పోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశమూ లేకుండా పోయింది. బయటి వ్యక్తులు తమ ఏజెంట్ల బదులు నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అదనపు బలగాల మోహరింపునకు ఆ సమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

2022, జులైలో రాష్ట్రంలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. హింస పోటు చేసుకున్నదని సాక్షాత్తు సీఈఓనే ధ్రువీకరించారు. అయితే ఆ తర్వాత మాత్రం తమ ఎలాంటి దిద్దుబాటు చర్యలకూ దిగలేదు. మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, జర్నలిస్టులు అనే తేడాలు లేకుండా.. వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ కార్యకర్తల దాడులు గత బదేంద్రలో నిత్యకృత్యమయ్యాయి. ఓటర్లను బెదిరించడం.. వినకపోతే భౌతిక దాడులకు దిగడం వంటివి కాషాయపార్టీ చేసింది. ఇంధ్ర, దుకాణాలు, పార్టీ కార్యాలయాలు, సొంత వ్యాపారాలు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు, సంబంధిత నాయకులు, వ్యక్తులకు చెందినవాటికి నష్టం చేకూర్చే చర్యలకు దిగింది. ఓటర్ల పద్ధతి, పోలింగ్ బూత్ దగ్గరకు వీరిని రానివ్వకపోవడం వెళ్లకుండా చూడాలని బీజేపీ పార్టీ నాయకులే వారి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం.

మద్దతు ప్రకటించిన పార్టీలు

సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమికి మద్దతుగా ఇండిజినస్ నేషనలిస్ట్ పార్టీ ఆఫ్ త్రిపుర (ఐఎన్‌పీటీ), ఆల్ త్రిపుర ట్రైబల్ ఫోర్స్ (ఏటీటీఎఫ్), గణ సురక్ష పార్టీ (జీఎస్‌పీ), త్రిపుర రాజ్ పార్టీ (టీఆర్‌పీ), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ), ఆర్‌ఎస్‌పీ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీలు మద్దతు ప్రకటించాయి.

బరిలో 259 మంది

ఈనెల 4న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, ఐదింటిలో దాని మిత్రపక్షం ఐటీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాలు (ఇందులో సీపీఐ(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలుపుతున్నాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

ఏఐవైఎఫ్ మహాసభలు షురూ...

కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుపోవాలని సూచించారు. అలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుకులు ఎదుర్కొంటూనే ముందుకెళ్తోందని అన్నారు.

పేదరికం పోవాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సాధ్యమవుతుందనీ, దీనికోసం కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా పోరా డాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పదో మహాసభలో ఆయన సోమవారం సంచేశమిచ్చారు. ఇటీవల కాలంలో అస్థిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాద దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి పనిచేయడానికి ఉన్న అన్ని అవకాశాలనూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

అన్ని పోరాటాలకు మా మద్దతు : భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్

దేశంలో కీలకమైన పరిస్థి తుల్లో ఏఐవైఎఫ్ మహాసభలు జరుగుతు న్నాయనీ, పేదరికం పోవా లనీ, సామాన్య ప్రజల మను గడ కోసం సంఘం నిర్వ హించే అన్ని పోరాటాలకు బీకేఎంయూ తరుపున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐవైఎఫ్ మహాసభలో సోహార్థ సందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తు ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఎక్కడా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందులో పడుతుందని అన్నారు.

అమరవీరులకు నివాళి...

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళులర్పించింది. ఏఐవైఎఫ్ జాయింట్ సెక్రెటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం తెలిపారు. ట్రైలాంగ పోరాట సమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికి మహాసభ సంతాపం ప్రకటించింది. వీరితోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్నపుడు చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది. ఆత్మహత్యకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హిందుత్వ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయిన వారికీ, వేర్వేరుచోట్ల ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్. అంబిక, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూపేంచంద్ ఛానూ, బ్రిజేశ్‌లాల్ భట్ట్

తీర్మానాల కమిటీ : వి.శివదాసన్, ఎన్.చంద్రన్, తుషార్‌కాంతి భౌమిక్, ఆర్.వెంకట్‌రాములు, దుర్గాసొమి, శ్యామలీదే, చంద్రప్ప హెూస్మేర,

అర్హతల కమిటీ : విక్రమ్‌సింగ్, సిబి దేవదర్గనమ్, ఎ.అమృతలింగం, డి.సుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ, ప్రేమసింగ్, నిరున్ సర్కార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ బుంబే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, షకీర్ హుస్సేన్, సతీష్‌మమగార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్టీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టార్, అమియ పాత్ర, భానూలాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూవ్, చాంద్‌ఛాను, కె.కోమలకుమారి, తుషార్‌కాంతి, వి.వెంకటేశ్వర్లు, బ్రిజేశ్‌లాల్ భట్ట్, వి.శివదాసన్, విక్రమ్‌సింగ్.

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య
మరింత బలోపేతం దిశగా కార్యాచరణ

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామనీ, అదే సమయంలో కార్యకర్తలు, వాలంటీర్ల నిష్పత్తిని పెర్చాల్సిన పూర్తి చేశారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ సందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య పెర్చాల్సి వచ్చిందని పేర్కొన్నారు. బెంగాల్లోని మిడ్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం అనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడులను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాల్‌కు ముఖ్యంగా హౌరా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అనంతరం జిల్లేల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచినని వివరించారు. అయినా మొక్కవోని ధైర్యంతో తాము మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో స్వల్ప లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుత భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ పనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

విలేకర్లు కావలెను

కావాల్సిన ప్రాంతాలు :
* ఖమ్మం కలెక్టరేట్
* ఖానాపురం హవేలీ
* గాంధీచౌక్
* ఏన్కూరు
* కొత్తగూడెం కలెక్టరేట్
* చుంచుపల్లి
* లక్ష్మీదేవిపల్లి
* గుండాల
* కొత్తగూడెం టౌన్
* భద్రాచలం రూరల్
* సారపాక
* మధిర రూరల్

అమలపం జనస్వరం నినాదంతో పదున్ను, నవతెలంగాణ దినపత్రికలో పని చేసేందుకుఅభిలాషులు కావలెను. చక్కని రాత, సామాజిక రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన ఉన్న వైతి ఒక్కటి చాలు. వెంటనే దరఖాస్తు చేసుకోండి. ఇంటర్, ఆపైన చదివిన వారు అర్హులు. రాత పరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది.

రాత పరీక్ష తేదీ : 20-02-2023

ప్రాంతాలకు విలేకర్లు కావలెను. : సంప్రదించవలసిన చిరునామా : సీపీఎం ఆఫీస్ ప్రక్కన, ఎన్.ఎస్.పి క్యాంప్,ఖమ్మం. సెల్: 9490099343.341.342

అమలపం... జనస్వరం... నవతెలంగాణ నమస్తే తెలుగు దినపత్రిక

ఉద్యోగ అవకాశం

ప్రముఖ తెలుగు దినపత్రిక నవతెలంగాణ అడ్మిస్ట్రేటివ్ విభాగంలో పనిచేయుటకు ట్రాన్స్‌లేటర్లు (ఇంగ్లీషు నుండి తెలుగు అనువాదకులు) కావలెను. ఆకర్షణీయమైన వేతనం + ఇతర లలవెమ్మలు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్ల పై లేదా క్రింది చిరునామాలో నేరుగా సంప్రదించగలరు.

నవతెలంగాణ యం.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, బంజారాహిల్స్, ఆర్టిసి క్రాస్‌రోడ్స్ దగ్గర, బంజారాహిల్స్, హైదరాబాద్-500020. ఫోన్: 9490099090, 9490099054

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886